ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 29, ఆగష్టు 2023 16 పేజీలు



16వ పేజీలో...

# ప్రజా వినతుల పరిష్కారానికి సత్వర పరిష్కారం

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్





## ఒప్పంద ఉపాధ్యాయుల..

# నిరీక్షణకు తెర



567 మంది ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణ

హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

అతి త్వరలో వెలువడనున్న ఉత్తర్వులు

2వ పేజీ...



ప్రభాతవార్త, ఖమ్మం : విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించారంటే వెనుక ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. వారి ప్రోత్సాహం, సూచనలు, సలహాలు, నాణ్యమైన విద్యాభోదనతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంది. కాగా సర్వీస్ క్రమబద్దీకరించాలని ఉపాధ్యాయులు పోరాటాలు నిర్వహించారు. పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. సర్వీస్ క్రమబద్దీకరణ జరుగుతుందనే ఆశతో గత 16 ఏళ్లుగా పని చేస్తున్నారు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు. ఎట్టకేలకు ముఖ్య మంత్రి కెసిఆర్ ఒప్పంద ఉపా ధ్యాయుల సర్వీస్ క్రమబద్దీకరణ దస్త్రంపై ఈ నెల 25న సంతకం చేయడంతో 16 ఏళ్ల వారి నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఒప్పంద ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీ...

## మాట ఇచ్చాం..

# నిలబెట్టుకున్నాం



ఇల్లందు అర్బన్ ప్రభాతవార్త: నాడు ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఇల్లందు మండల పట్టణ పరిధిలో మంత్రి పువ్వాడ విస్తృతంగా పర్యటించారు. మొదటగా సుభాష్‌నగర్ నుండి లలితాపురం వరకు రూ.10కోట్లతో నిర్మించనున్న రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం డిజిటల్ లైబ్రరీ, మున్సిపల్ కాంప్లెక్స్ వరకు రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేసి బస్ డిపోను





ఇల్లందు ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మళ్లీ ఆశీర్వదించండి ..


ఎన్నో అద్భుతాలు జరుగుతాయి

బస్ డిపో ప్రారంభం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు

- ఆసరా పింఛన్లు బదిలీ 3 రోజుల్లో పూర్తి చేయాలి
- గొర్రెల పంపిణీ చేపట్టాలి
- గృహలక్ష్మీ లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి : వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



16వ పేజీలో...

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

3వ పేజీలో...





5వ పేజీలో...

# కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది

- కల్వకుంట్ల కుటుంబానికి లక్షల కోట్ల ఆస్థులెక్కడివి
- దేశంలో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం
- సమన్వయంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములుకండి
- కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్‌ను నింపిన భట్టి, పొంగులేటి కలయిక

# ఒప్పంద ఉపాధ్యాయుల నిరీక్షణకు తెర

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రతి విద్యా సంవత్సరం కొన్ని ప్రారంభిస్తుంది. పేద విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతుంది. ఈ క్రమంలోనే కాంట్రాక్టు ఉపాధ్యాయులు కూడా విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ విద్యార్థుల పురోభివృద్ధికి పాటుపడుతున్నారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోదించడం తదా ్వరా మెరుగైన ఫలితాలు సాధిస్తుండడంతో ప్రభుత్వం కూడా గురుకుల పాఠశాలల ఏర్పాటుకు మొగ్గ చూపుతుంది. ఉపాధ్యాయులు కూడా విధి నిర్వహణలో ఎంతో శ్రమిస్తున్నారు. గురుకుల కళాశాలల్లో సైన్స్ విద్యార్థులు ఎంసెట్, నీట్‌లో కూడా సీట్లు సాధిస్తూ ప్రతిభను చాటుకుంటున్నారు. దీంతో పాఠశాలల పేరు ప్రతిష్టలు ప్రతి ఏటా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులు కూడా విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ తమ వంతు భాధ్యతలను క్రమం తప్పకుండా పాటిస్తున్నారు. వారంలో రెండు, మూడు రోజులు నైట్ స్టడీస్, నెలలో ఒకటి, రెండు రోజులు హాలిడే డ్యూటీస్, ఒక రోజు నైట్ స్టేతో పాటు హౌస్ టీచర్స్ విధులను కూడా నిర్వహిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సర్వీస్ క్రమబద్ధీకరించడంతో శ్రమకు ఫలితం దక్కిందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 నుండి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొందరికి వయో పరిమితి కూడా మీద పడింది. ప్రభుత్వ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకునే అర్హత లేకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం వారి సర్వీస్ క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ ్వడం వారిలో ఆశలు చిగురించాయి. ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకుని పనిచేస్తున్న వారు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలంటే సమయం ఉండడం లేదు. పాఠశాలల్లో విధుల నిర్వహణ భారం అధికమవడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేక కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ సర్వీస్ క్రమబద్ధీకరణకై ఎదురు చూడక తప్పలేదు. వారి శ్రమను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రంలో 567 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణకు నిర్ణయించింది. వీరిలో 507 మంది మహిళలు, మిగిలిన 60 మంది పురుషులు ఉన్నారు. జీవో 38 ప్రకారం ఒప్పంద ఉపాధ్యాయుల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫైల్‌పై సంతకం చేయడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపింది. ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలుపుకున్నారని వారంటున్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులకు గతంలో వేసవి సెలవుల్లో వేతనాలు చెల్లించలేదు. తెలంగాణ ప్రభుత్వం 12 నెలల వేతనం చెల్లించడంతో పాటు రెగ్యులర్ టీచర్లతో సమానంగా సెలవులు కూడా మంజూరు చేసింది. పిఆర్‌సిని వర్తింపజేసింది. బకాయి పడిన ఏరియర్స్‌ను కాంట్రాక్టు ఉపాధ్యాయులకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం రెగ్యులర్ చేయడంతో వారి సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. రెండు, మూడు రోజుల్లో సర్వీస్ క్రమబద్ధ్ కరణకు సంబంధించి ఉత్తర్వులు వెలువడనున్నాయి. సర్వీస్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో రెండు రోజులుగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు ఉపాధ్యాయులు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి జీవితా ంతం రుణపడి ఉంటామని వారు అంటున్నారు. ముఖ్యమంత్రితో పాటు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఏది ఏమైనప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరించడంతో ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంగా పనిచేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పాటుపడనున్నారు. గురుకులాలు మెరుగైన ఫలితాలు భవిష్యత్‌లో సాధిస్తాయని ఆశిస్తున్నారు. వీరి సరీ ్వస క్రమబద్ధీకరణతో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేసే ఉపాధ్యాయులు లేరు. అందరి సర్వీస్ క్రమబద్ధీకరణ జరిగినట్లే. ప్రభుత్వం కూడా ప్రస్తుతం పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికనే ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే.

# మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీని జాతి స్థాయిలో తిరుగులేని శక్తిగా నిలిపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పట్టువీడని విక్రమార్కురాలి లాగా అనుక్షణం తపించేదని అన్నారు. బస్ డిపో ఏర్పాటు చేయాలని తన వద్దకు రాగానే కేటీఆర్, కేసీఆర్ వద్దకు తీసుకెళ్లి అందుకు కావలసిన నిదులు మంజూరు చేయించానని, బస్ డిపో నిర్మాణం పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న దశలో ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ మరో రెండు కోట్లు కేటాయించండి ప్లాట్ఫారం నిర్మించుకుంటామని అభ్యర్ధన చేయగా ఆ రెండు కోట్లు కూడా మంజూరు చేయించామని పేర్కొన్నారు. గతంలో ఇల్లందు నియోజకవర్గ, ఇప్పటి నియోజకవర్గానికి మౌలికంగా ఎంతో తేడా ఉందని, అది కేవలం ఎమ్మెల్యే హరిప్రియ తోనే సాధ్యమైందని, ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనంలోకి తీసుకోవాలని కోరారు. నియోజకవర్గానికి అడిగింది తడువుగా ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఏది కాదనలేదని ఇల్లందుపై అంతటి ప్రేమ ఉన్నవారికి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు విజయం సాధించి కానుక ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**-నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే అభివృద్ధి వెనుకబడింది: ఎమ్మెల్యే హరిప్రియ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఇల్లందు అభివృద్ధి పూర్తిస్థాయిలో కొంత వెనుక పడిందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. ఇల్లందు అభివృద్ధి కోసం అది కావాలి ఇది కావాలని అడిగే నాధుడే కరువయ్యాడని ఫలితంగా ఇల్లందు 100 సంవత్సరాలు వెనుకబడిపోయిందని అన్నారు. 2018లో తాను విజయం సాధించాక ఏ ఆశతోనైతే బీఆర్ఎస్‌లో చేరానో ఆ ఆశయాన్ని నెరవేర్చడంలో సఫలీకృతం అయ్యానని పేర్కొన్నారు. ఇల్లందుకు బస్సు డిపో కావాలని అడిగిందే తడువుగా ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి డిపోను ప్రారంభించు కోవడం సంతోషించ తగ్గ విషయమని, అంతేకాకుండా నియోజకవర్గ ప్రజల చిరకాలల ఆకాంక్షను నెరవేర్చినట్లు అయిందని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, రోడ్డు ఇతర మౌలిక సదుపాయాలను ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు సంపూర్ణ స్థాయిలో అందించడానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల ప్రోత్సాహం నా జీవితంలో మర్చిపోను అని అన్నారు.

**-ప్రజల అభ్యున్నతి కోరే ప్రభుత్వాన్ని ఆదరించండి: ఎంపీ మాలోత్ కవిత**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక మంచి విజయంతో ముందుకు సాగుతున్నారని, ఈ ప్రయాణంలో ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని పార్టీలు కల్లబొల్లి కబుర్లతో మీ ముందుకు వస్తున్నాయని, వాటి పట్ల జాగ్రత్తగా ఉండి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు ఇల్లందుకు వచ్చిన పువ్వాడ అజయ్‌కుమార్‌కు పార్టీ శ్రేణులు సుభాష్‌నగర్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. బస్ డిపో ప్రారంభం అనంతరం జరిగిన సభ ముగిశాక గజమాలతో మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఎంపీ మాలోత్ కవితలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దిండిగాల రాజేందర్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీ పాషా, జిల్లా ఎస్పీ వినీత్; ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, జడ్పిటిసి ఉమాదేవి, వార్డు కౌన్సిలర్లు, రోడ్డు భవనాల శాఖ అధికారులు, బిఆర్ఎసన పార్టీ మండల పట్టణ నాయకులు, టిఎస్ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రకటనలు కాదు

**-ప్రజా సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించాలి**

**- సీపీఐ (యం.యల్) ప్రజాపంథా**

ప్రభాతవార్త, ఖమ్మం

రాష్ట్రంలో ఇళ్ళ కోసం అప్లై చేసుకున్న గృహలక్ష్మి దరఖాస్తు దారులందరికి ఇళ్ళు మంజూరు చేయాలని,కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక పోవడం వలన దరఖాస్తుతోపాటు రేషన్ కార్డు జత చేయాలనే నిబంధన సరైంది కాదని, దానిని ఎత్తి వేయాలని సీపీఐ (యం.యల్) ప్రజాపంథా తెలంగాణా రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దీనిపై రాష్ట్ర వ్యాపితంగా వారం రోజులపాటు ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చింది. సీపీఐ (యం.యల్) ప్రజాపంథా తెలంగాణా రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈ నెల 26, 27 తేదీలలో ఖమ్మంలో జరిగాయి. ఈ సమావేశాలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికలు, ప్రజా సమస్యల గురించి చర్చించి, కొన్ని నిర్ణయాలను తీసుకున్నది. ఈ సమావేశ వివరాలను ఈ రోజు ఖమ్మంలో జరిగిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు . తదితరులు వివరించారు. రాష్ట్రంలో అజా, అంగన్వాడీ, గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ, మధ్యాహ్న భోజనం తదితర అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా గానీ, 11వ ఆర్థిక సంఘం నిర్ణయం మేరకు గానీ, కనీస వేతనం 19 వేల రూపాయలు ఇచ్చే విధానం అమలు చేయాలని డిమాండ్ చేసింది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పార్టమ్ గా వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసింది..నాగార్జున సాగర్ కాలువ కింద సకాలంలో నీళ్ళు వస్తాయనే ఆశతో బావులు, బోర్లలో వున్న కొద్ది పాటి నీటితో సగానికి పైగా రైతులు నాట్లు వేశారు. కాలువకు నీళ్ళు రాక, బావులు, బోర్లు ఎండిపోయి పంట దెబ్బతిని పోతుంది. రాష్ట్ర ప్రభుత్వం, కృష్ణా బోర్డు తక్షణమే




స్పందించి విడతల వారీగానైనా నీళ్ళు విడుదల చేసి పంటలు కాపాదనలి. సమావేశం డిమాండ్ చేసింది. చర్లలో వరద బాధితులు ఇళ్ళ కోసం చేస్తున్న పోరాటానికి సీపీఐ (యం.యల్) ప్రజాపంథా మద్దతు తెలిపింది. పోడు భూముల సమస్య సంపూర్ణంగా పరిష్కారం చూపాలని, అటవీ హక్కుల చట్టం పూర్తిగా అమలు చేయాలని కుటుంబానికి 10 ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి వుండగా, 1 ఎకరా, రెండు ఎకరాలకు ఇచ్చి మిన్నకున్నదనిప్రభుత్వం మొత్తం సర్వేలు పూర్తి చేసి, అర్హులైన వారందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది.సీపీఐ, సీపీయం పార్టీలు బీఆర్ఎస్ తో తెగదెంపులు మిత్ర ద్రోహంగానో, నమ్మక ద్రోహంగానో చూస్తూ అవేదన పడటం కాకుండా, బూర్జువా పక్షాలకు కనీసం పార్లమెంటరీ ప్రతిపక్షంగానైనా ఏర్పడటానికి ప్రయత్నించాలని కోరింది. రానున్న ఎన్నికల్లో పోటీ రానున్న ఎన్నికల్లో తమ ప్రధాన నినాదం బీజేపీని ఓడించండి అని వుంటుందని స్పష్టం చేశారు. అలానే తన శక్తి మీద ఆధారపడి దాదాపు 15 స్థానాలలో పోటీ చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య గోకినపల్లి వెంకటేశ్వర్లు గుర్రం అచ్చుయ్య ఆవుల వెంకటేశ్వర్లు జి రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్ కంకణాల అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మిని అంగన్వాడీ టీచర్‌లను మెయిన్‌గా గుర్తింపు పట్ల హర్షం

**-కేసీఆర్ చిత్రపటానికి అంగన్వాడీ టీచర్స్‌తోపాటు క్షీరాభిషేకం చేసిన మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మిని అంగన్వాడీ టీచర్‌లను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించి అప్గ్రేడ్ చేసి వారి పదవి విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ వీడీఓస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి అంగన్వాడీ టీచర్‌లతో కలిసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్షీరభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ పాలనలో అంగన్వాడీల వ్యవస్థ బలోపేతమైందన్నారు. దాదాపు అన్ని కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి, గతానికి భిన్నంగా సేవలు అందిస్తున్నారని, చిన్నారులకు బాల్య విద్యను అందిస్తున్నారన్నారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని, లేకపోతే మళ్ళీ మనం ఎక్కడ మొదలు అయ్యామో అక్కడికే తీసుకెళ్తారని, సాధించుకున్న తెలంగాణలో మనకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్, బీఆర్‌టీయు జిల్లా నాయకులు పాష, అంగన్వాడీల గౌరవాధ్యక్షులు మాటూరు లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా మినీ టీచర్స్ అధ్యక్షురాలు ఎండి.షహనాజ్, జ్యోతి, శైలజ, అరుణ, కుమారి, సరోజ, ఇందిరా, కోటమ్మ, సునీత, శారద, సదామున్, సునీత, పారిజాతం, లక్ష్మీ, పద్మ రత్నకుమారి, రాణి పాల్గొన్నారు.

# రైతులపై బీజేపీవి మొసలి కన్నీరు

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**-ఖమ్మంలో షా షో ప్లాప్**

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బీజేపీ పార్టీ రైతులపై మొసలి కన్నీరు పెడుతుందని, ఖమ్మంలో బీజేపీ షా షో అట్టర్ ప్లాప్ అయిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం జిల్లాలో జరిగిన రైతు ఘోష బీజేపీ భరోసా సభపై సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వారు విలేకరులతో మాట్లాడారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మట్లాడుతూ.. బీజేపీ బీఆర్ఎస్ రెండు ఒకే నాణేనికి చెందిన బొమ్మ బొరుసులు అనేది షా సభతో తేటతెల్లం అయిందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ సభ పెడితే రాష్ట్ర ప్రభుత్వం సభను భగం చేయడానికి శతవిధాల ప్రయత్నం చేసిందని, బీజేపీ సభకు ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లను చేసి, ఆర్టీసీ బస్సులను సైతం జన సమీకరణకు వాడుకుందని విమర్శించారు. నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్‌లో ఒక సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ, కవిత ప్రస్తావన తీసుకురావడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఖమ్మంలో జరిగిన అమిత్ షా షో అట్టర్ ప్లాఫ్ అయిందని తెలిపారు. రైతు ఘోష బీజేపీ బరోసాతో రైతులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తియాలని చూస్తున్న ప్రయత్నమే బీజేపీ సభ అన్నారు. రోజురోజుకు కాంగ్రెస్‌కు చేరికలు పెరుగుతున్నాయని, రాబోయే రోజ్లు కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావతన సైదులు నాయక్, అంజని కుమార్, యడవల్లి నాగరాజు, మోహన్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం 23వ డివిజన్ ముస్తఫా నగర్ నందు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్‌ల నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. డివిజన్‌లో ఒకేసారి కాల్వల నిర్మాణ కోసం రూ.90లక్షలతో శంకుస్థాపన చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం సభలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) నిధులు ఇవ్వగా అవి మొత్తం కేవలం డ్రైన్ల కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మక్బూల్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, డిఈ నవ్యజ్యోతి, స్వరూపరాణి, నాయకులు షకీన, రమాదేవి అన్నారు.

# కుటుంబంపై పగబట్టిన విధి

### ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

*కారేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త :*

విధి వంచిత కుటుంబం ఆర్ధిక అవసరాల కోసం దాతల సహాకారం కోసం నిరీక్షిస్తున్న తీరు దీనికి సబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన భూక్యాతండాకు, బయ్యారం మండలం బంజాతండ్యాకు చెందిన ప్రమీలతో 13సంవ్తసరాల క్రితం వివాహమైంది. వారికి హర్షిత్ అనే కుమారుడు ప్రవళిక అనే కుమార్తె ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం అయినా ఎలాగోలా బతుకు బండిని లాగిస్తున్న వారి కుటుంబంపై విధి పగబట్టినట్టుంది. 2017లో వారి కుమారుడు హర్సిత్‌కు జ్వరం వచ్చి మెదడకు నీరు చేరడంతో హైదరాబాదు రెయిన్‌బో హాస్పిటల్‌లో 2సార్లు బ్రెయిన్ సర్జరీ చేయించామని, అయితే మొదటిసారి మెదడులో రిజర్వాయర్ రిమూవర్ స్టంట్ వేయించడం జరిగిందని, అసలైతే 6నెలలకు ఒకసారి హాస్పిటల్‌కి వెళ్ళాల్సి ఉన్నా, డబ్బులు లేకపోవడంతో వెళ్ళలేక పోతున్నామని మళ్ళీ తమ బాబుకు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు అన్నారని దీనంగా తెలిపింది. తమ బాబుకు ఇప్పటివరకు రూ. 3లక్షలు దాకా ఖర్చయిందని తెలిపింది. తమ కుమారుడు హర్షిత్ కారేపల్లి మోడల్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని, అతనికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకపోవడంతో తమ ఇంటి వద్ద నుండి పాఠశాలలకు రోజు ఆటోలో పంపిస్తున్నామని, నెలకు ఆటోకు రూ. 2,500లు ఖర్చు



అవుతుందని తెలిపింది. ఇక తన భర్త సంతుకు 2021లో యాక్సిడెంట్ అయి కోమాలోకి వెళ్ళడంతో హనుమకొండ మ్యాక్స్ కేర్ హాస్పిటల్‌లో బ్రెయిన్ ఆపరేషన్ చేయించామని, అయితే ఇప్పుడు అతనికి రీ ఆపరేషన్ చేయాలని డాక్టర్లు అంటున్నారని తెలిపింది. ప్రస్తుతం సంతుకు పక్షవాతం వచ్చి ఎడమ చేయ్యి, ఎడమకాలు పనిచేయడం లేదని, అతను వాకర్ సాయంతో కష్ట కష్టంగా నడుస్తున్నాడని తెలిపింది. పక్షవాతం రావడం వలన 5నెలల పాటు ప్రతిరోజు పీజియోథెరపి చేయించానని, నెలకు రూ. 30వేలు చొప్పున ఖర్చయింద, ఇంకొక 6నెలలు ఫిజియోథెరపి చేయిస్తే అతనికి కాళ్ళు, చేతులు వస్తాయని డాక్టర్లు తెలిపారని, డబ్బులు లేకపోవడంతో చేయించలేకపోతు న్నానని తన అసహాయతను వ్యక్తం చేసింది. మిత్రుల సహాకారంతో ఇంతవరకు నెట్టుకొచ్చామని, ఇక తమ వల్ల కావడం కష్టంగా ఉందని తెలిపింది. వారిద్దరికి అలా ఉండగా ఇటీవల కాలంలో ప్రమీలకు కూడా క్యాల్షియం లోపంతో కండరాలు, ఎముకలు బలహీనప డడంతో, హైదరాబాదు నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స చేఇయంచుకుంది. ఇక డబ్బులు లేకపోవడంతో హాస్పటల్‌కు వెళ్ళడం లేదని దీనంగా తెలిపింది. తాను ఎంఏ బీఈడి చదివానని, తన భర్త బీఏ, బీఈడి చదివాడని, అయినా తమకు ఉద్యోగాలు రాకపోవడంతో కూలి నాలి చేసుకుంటూ ఏలాగోలా బ్రతికేస్తున్నా, తమ కుటుంబంలో ముగ్గురికి ఈ విధంగా జరిగిందని ప్రమీల రోధిస్తూ తెలిపింది. ఇంత వరకు స్నేహితుల సహకారంతో వెళ్ళదీశామని, ఇంకా వారిని సాయం అడగాలంటే ఏలాగోలా ఉందని ప్రమీల వాపోయింది. తమ కుటుంబంలో తమ కుమార్తె ప్రవళిక ఒకతే ఆరోగ్యంగా ఉందని, తను ఇప్పుడు గాదెపాడు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువతోందని తెలిపింది. తమకు ఉండడానికి ఇల్లు కూడా లేదని, ఎవరో అప2 కింద కొన్న దాంట్లో కాలం వెళ్ళదీస్తున్నామని తెలిపింది. ఇప్పటివరకు మిత్రుల సహాకారంతో తమ వైద్యానికి రూ. 12లక్షల దాకా ఖర్చయిందని, ఇప్పుడు తమ దగ్గర చిల్లిగవ్వ కూడా లేదని, ప్రమీల రోదిస్తూ తెలిపింది. తమ ఇంట్లో నలుగురు ఉన్నామని, ముగ్గరం విధి వంచితుల మేనని, మానవతా మూర్తులు ఎవరైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆపన్న హస్తం ఓసం ఎదురుచూస్తున్నామని దీనంగా తెలిపింది. తమ కుటుంబ పరిస్దితిని చదివిన వారు ఎవ్వరైనా మానవత్వంతో తమను ఆదుకోవాలనుకునే వారు 965403508 అనే నెంబరుకు ఫోన్ చేసి తమ కుటుంబాన్ని ఆర్ధికంగా ఆదుకోవాలని భూక్యా సంతు, ప్రమీల దంపతులు చేతులు జోడించి మానవతామూర్తులను వేడుకుంటున్నారు.

# ఐదుగురు పేకాటరాయుళ్ళ అరెస్ట్

### ద్విచక్రవాహనాలు నగదు స్వాధీనం

*మధిర,ఆగస్టు28ప్రభాతవార్త*

మండల పరిధిలోని సిరిపురం శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం దాడులు నిర్వహించిన మధిర రూరల్ ఎస్ఐ ఉఫతుల్‌రఫి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి రూ. 4300నగదును, మరో 5ద్విచక్రవాహనానలు స్వాధీనం చేసుకున్నారు. ఈగ్రామంలో రెండురోజుల క్రితం అనునాస్పద వ్యక్తుల సంచారంతో పాటు పట్టపగలే ఇండు ఇళ్ళలో చోరికి ప్రయత్నం జరుగడం, మహిళ ధైర్యంతో వ్యవహరించడంతో చోరులు పారిపోవడం జరిగిన నేపధ్యంలో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టిన



క్రమంలో ఈపేకాట స్థావరం సమాచారం తెలిసినట్లు తెలిసింది. ఈసందర్భంగా ఎస్ఐ రఫి మాట్లాడుతూ అసాంఘీకకార్యకలాపాలు, నిషేధిత మత్తుపదార్ధాలు వినియోగం, అమ్మకాలు, అపరిచితుల సంచారం, ఇతర నేరసంబంధ అంశాలకు సంబందించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. ఈదాడులలలో కానిస్టేబుల్‌లు నాగరాజు, శంకర్,దశరధ్ ఉన్నారు.

## కరెంట్‌షాక్‌కు గురై రైతు మృతి



*ఇల్లెందు రూరల్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

ఇల్లెందు మండలంలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీలోని ఎల్లాపురం గ్రామంలో ఏనుగు సారయ్య అనే రైతు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారు. మోటార్ వేస్తున్న సమయంలో కరెంట్ షాక్‌కు గురై చనిపోవడం జరిగింది. పోస్టు మార్టం నిమిత్తం ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

*చండూరురూరల్,28ఆగష్టు,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి స్రవంతి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత ఆదేశాలమేరకు మండలంలోని తాస్కానిగూడెం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో గ్రామశాఖ కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా బుర్ర పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పన్నాల గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కొండ భిక్షం గౌడ్‌లను ఎన్నుకున్నారు.

అదేవిదంగా యూత్ కమిటిని ఎన్నుకున్నారు.గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా అబ్బనబోయిన స్వామి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొండ నరేందర్, బుర్ర గణేష్, సహాయ కార్యదర్శులుగా వంగూరి శివ,నకిరేకంటి వేణు, కోశాధికారిగా మద్ది యాదయ్య, మైనార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా ఎస్‌కె.హుస్సేన్,ఉపాధ్యక్షులుగా హుస్సేన్,లతీఫ్,ప్రధాన కార్యదర్శిగా అన్వర్, కోశాధికారిగా జిలానిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోఆవుల వెంకటేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తి ఆత్మహత్య

*ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 28*



మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన బానోతు శ్రీను (43) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీను రెండేళ్ల క్రితం అప్పులు చేసి ఇల్లు కట్టాడు. అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీను మృతదేహాన్ని మధిర ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



*వైరా,ఆగస్ట్28,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో ఉన్న రైతువేదిక నందు వైరా, కొణిజర్ల, కారేపల్లి మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే రాములునాయక్ పంపిణీ చేశారు. వైరా తహశీల్దార్ కెవి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆడపిల్ల పెళ్లి ఇబ్బంది కాకూడదని, ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మి పథకం పెట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులందరూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మూడోసారి ముఖ్యమంత్రిగా, వైరాలో బిఆర్ఎస్ పార్టీని అభ్యర్ధిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రరమంలో సింగరేణి తహశీలానదర్ వి.సురేష్, ఎంపిపి వేల్పుల పావని, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి మాలోతు శకుంతల, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మూడు మండలాల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, ఉమాశంకర్, చిరంజీవి, జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, మచ్చా బుజ్జి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ళ చెట్లతో మూసుకుపోతున్న ప్రధాన రహదారి



*కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామం నుండి పింజరమడుగు వెళ్ళే ప్రధాన రహదారి సర్కార్ తుమ్మ,ముళ్ళ చెట్లతో మూసుకొని పోతుంది. దీంతో ఆ దారి వెంట ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పండుతున్నారు.ఆర్ అండ్ బి అధికారులకు ఈ విషయమై విన్నవించిన వారు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.ఈ రహదారి వెంట కారేపల్లి మండల పరిధిలోని కమలాపురం, పోచారం వెళ్ళేందుకు అతి సమీపంగా ఉంటుంది.వెంటనే అధికారులు ముళ్ల,తుమ్మ చెట్లను తొలగించాలని తద్వారా ఇబ్బందులను తొలగించాలని వారు సోమవారం కోరారు.




# ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గద్దమడుగులో ఉచిత వైద్యశిబిరం

**-వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోకి సుమారు 3 కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్ళి వాగులు, వంకలు దాటుకుని గద్దముడుగు గ్రామానికి వైద్యసిబ్బంది చేసుకున్నారు. గ్రామంలోని ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి 40 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రతి



ఒక్కరూ దోమ తెరలు వినియోగించుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీ.శ్యామలత, హెచ్.ఎస్.సాగర్, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సామాగ్రి చోరీ

సారపాక ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బిపిఎల్ క్రాస్ రోడ్డు సమీపంలో మిషన్ భగీరథకి చెందిన సామగ్రి(హెయిర్ వాల్స్)9 వాల్ పరికరాలు చోరీ కాబడ్డాయి. బిపిఎల్ క్రాస్ రోడ్డు నుండి అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామం, బూర్గంపహాడ్ గ్రామాల మధ్యలో బూర్గంపహాడ్ మండల పరిధిలో ఉన్న సాయిబాబా ఆలయం వరకు ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న వాల్‌లు చోరీ కాబడ్డాయని, దీనిని ఆదివారం ఉదయం మిషన్ భగీరథలో పనిచేస్తున్న వాల్ ఆపరేటర్లు గమనించి వెంటనే విషయాన్ని సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. విషయంపై మిషన్ భగీరథ పైప్ లైన్ల ఏజెన్సీ కోయా కంపెనీ ప్రతినిధులుతో కలిసి మిషన్ భగీరథ ఏఈ ప్రశాంత్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్‌గా పూనెం ప్రదీప్ నియామకం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్‌గా పూనెం ప్రదీప్‌కుమార్‌ను భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్య నియామక పత్రం అందించారు. సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో పొదెం వీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, విధివిధానాలను మీడియా ద్వారా విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాడని పూనెం ప్రదీప్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లపు దుర్గాప్రసాద్, భోగాల శ్రీనివాసరెడ్డి, చింతిరాల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్‌లో నిషేధిత గంజాయి, సారాయి, గుట్కా ప్యాకెట్లు వంటివి అక్రమంగా తరలిస్తూ ఎక్సైజ్ అధికారులకు, పోలీసులకు పట్టుబడిన వాహనాలను బుధవారం వేలంపాట వేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ రెహమున్నీసా బేగం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట నందు 8 ద్విచక్రవాహనాలు వేలం వేయబడునని, కావున ఆసక్తి కల వారు ఈ వేలంపాటలో పాల్గొని వాహనాలను దక్కించుకోవాల్సిందిగా సూచించారు.

## వంట ఏజెన్సీలో మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో వంట ఏజెన్సీలో పనిచేస్తున్న మహిళలకు శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారంతో ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. దుమ్ముగూడెం విద్యవనరుల కేంద్రం నందు వంట ఏజెన్సీలో పనిచేస్తున్న మహిళలకు ఎంపీపీ రేసులక్ష్మి, ఎంపీడీవో జీ.ముత్యాలరావు చేతులమీదుగా చీరలను పంపిణీ చేశారు. 165 మంది మహిళలకు ట్రస్ట్ వారు అందించిన చీరలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.జీ ఏ.జే.ప్రభాకర్, సీఆర్‌పీలు ఎంఐఎస్ కో.ఆర్డినేటర్‌లు, పలువురు వంట ఏజెన్సీ మహిళలు పాల్గొన్నారు.

## ప్రవీణ్‌కుమార్‌ను సీఎం చేయడమే బీఎస్పీ లక్ష్యం

**-ప్రవీన్‌కుమార్ సీఎం అయితే ప్రజలకు చేసే మేలుపై కరపత్రాలు విడుదల**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ సీఎంను చేయడమే బహుజన సమాజ్ పార్టీ ముఖ్య లక్ష్యమని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు సోడె వీరస్వామి, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కంచర్ల సింహాద్రిలు అన్నారు. డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను సీఎం చేస్తే ప్రజలకు జరిగే మేలుపై కరపత్రాలను నర్సాపురం గ్రామంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పల్లె పల్లెకు గడప గడపకు బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలు, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ త్యాగాలు, ఆయన సీఎం అయితే బడుగు బలహీన వర్గాలకు జరిగే అభివృద్ధి తదితర అంశాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్య పరుస్తామని వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బహుజన పార్టీని ప్రజలు ఆదరించాలని అప్పడే పేదలకు మేలు జరుగుతుందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ, జిల్లా జాయింట్ సెక్రటరి కనుకు సాగర్ పలువురు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి అభివృద్ధిపై అమిత్‌షాకు వెంకట్‌రెడ్డి వినతి

భద్రాచలం, ప్రభాతవార్త :



ఖమ్మంలో జరిగిన బిజేపీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం పట్టణ రామాలయ అభివృద్ధి, భద్రాచలం కరకట్టను పటిష్టపరచాలని విన్నవించినట్లు వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. భద్రాచలం, బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామ వాసిగా ఎన్నోఏళ్ళుగా బిజేపీలోనే ఉంటూ తనకుంటూ బిజేపీ ప్రభుత్వంలో ప్రత్యేక స్థానాన్ని కనబరుచుకుంటూ ఈ రోజు బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా తన ఎదుగుదలకు సహకరించిన ప్రాంతానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నో సమస్యలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. అదేవిధంగా పినపాక నియోజకవర్గంలో బిజేపీని బలోపేతం చేయడానికి మరలా కేంద్రంలో నరేంద్రమోడీని సింహాసనంపై కూర్చోబెట్టడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థినీలకు శానిటరీ కిట్ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 28 :




మణుగూరు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినీలకు రోటరీ క్లబ్ ఆఫ్ రివర్‌సైడ్ భద్రాచలం ఆర్ఐడీ 3150 గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శానిటరీ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీయన్స్ మహేష్ పవార్, ప్రకాష్ సుతార్, సీమ సుతార్, జానక్ సుతార్, ఎం.రమేష్‌బాబు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ జూపుడి అనిల్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు కారం శిరీష, ఎస్.సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ బొగ్గు లారీల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త కర్నే రవి వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 28 :



మణుగూరు ఏరియా నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)కు నిత్యం వందలాది లారీలు వెళ్తున్నాయని లారీల ఓవర్ స్పీడ్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయని వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌ను సామాజిక కార్యకర్త కర్నే రవి కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మణుగూరు-బీటీపీఎస్ రహదారి గుంతల మయంగా మారిందని రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.


## తిరుపతి నడక మార్గంలో జాలి రూఫ్ ఏర్పాటు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 28 :

తిరుమల తిరుపతి దేవస్థానం నడక మార్గంలో వెంట షెల్టర్స్‌కు ఇరువైపుల నాణ్యత కలిగిన జాలిరూఫ్ లెవల్ వరకు మరుగుదొడ్లను కవర్ చేస్తూ ఏర్పాటు చేయాలని మణుగూరు మండలానికి చెందిన శ్రీవెంకటేశ్వరస్వామి భక్తులు కోటా రాంబాబు, గోలి కళ్యాణి, కందికట్ల కనకలక్ష్మీ, కానూరి కౌసల్యలు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌కు భక్తులు ప్రత్యేకంగా లేఖ రాసినట్లు తెలిపారు. కొత్తగా జాలి రూఫ్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎలాంటి భయం ఉండదని, మధ్యలో అక్కడక్కడ సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులను నియంత్రణ చేసి గుంపులు గుంపులుగా పంపడంలో రక్షణ ఉంటుందని ఈ విధంగా ఏర్పాటు చేస్తే రాత్రి సమయంలో కూడా భయం లేకుండా భక్తులు కాలినడక ద్వారా శ్రీవెంకటేశ్వరస్వామిని సందర్శించి దర్శించుకుంటారన్నారు. ఈ కాలినడక దర్శనం ప్రాధాన్యత ఉందని వారు లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోండి

## -మైనార్టీ చెక్కుల పంపిణీలో పాల్గొన్న భట్టి,లింగాల



మధిర,ఆగస్టు28ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బడుగు,బలహీన వర్గాలు,మైనార్టీలకు ఆర్థిక చేయూత కార్యక్రమంలో బాగంగా మధిర నియోజకవర్గ పరిధిలో మైనార్టీబంధు కింద ఎంపిక చేసిన 24మంది లబ్దిదారులకు సోమవారం మధిరలో జరిగిన కార్యక్రమంలో సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క,జడ్పీచైర్మన్ లింగాలకమల్‌లు పంపిణీ చేసారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడివో సిలార్‌సాహేబ్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో మధిర,ముదిగొండ,బోనకల్ మండలాలకు చెందిన లబ్దిదారులకు రూ.1లక్ష చొప్పున చెక్కులను అందచేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 2018నుండి మైనార్టీ కార్పోరేషన్ ద్వారా మైనార్టీలకు స్వయం ఉపాధికి గాను బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరుగుతున్నా వాటిని విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న తోడ్పాటులో బాగంగా మైనార్టీ కార్పోరేషన్‌కు బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసి లబ్దిదారులందరికి పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం చెక్కులను పొందిన ప్రతిఒక్కరు తమ ఉపాధిని మెరుగుపర్చుకోవాలన్నారు. జడ్పీచైర్‌పర్సన్ లింగాలకమల్‌రాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు స్వయం ఉపాధికోసం రుణాలను పంపిణీ చేసేందుకు అనేక నిబంధనలను, బ్యాంకర్ల సమ్మతిని పొందాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ప్రస్తుతం వీటన్నింటిని పక్కన పెట్టి నేరుగా ప్రభుత్వమే లబ్దిదారులకు పూర్తిస్థాయిలో లబ్దిచేకూర్చే విధంగా తిరిగిచెల్లింపులు లేకుండా అన్ని వర్గాలకు చేయూతనిస్తున్నదన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బంధం శ్రీనివాసరావు,ఎంపిపి మెండెం లలిత, మున్సిపల్‌చైర్‌పర్సన్ మొండితోకలత, ఆత్మచైర్మన్ గుర్రంరామారావుతో పాటు పలువురున్నారు.

# కెసిఆర్‌కు చరమగీతం పాడే సమయాసన్నమైంది

## - దేశంలో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం- కల్వకుంట్ల కుటుంబానికి లక్షలకోట్ల ఆస్థులెక్కడివి

## - కాంగ్రెస్‌శ్రేణుల్లో జోష్‌ను నింపిన భట్టి,పొంగులేటి కలయిక





మధిర,ఆగస్టు28ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు రాష్ట్రాన్ని ఇస్తే అది కల్వకుంట్ల కుటుంబానికి వరంగా మారిందని, కార్పోరేటుశక్తులు, బడానాయకులు,పెత్తందార్ల పాలనలో ప్రజలు నలిగిపోతున్నారని సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు పంక్షన్‌హాల్‌లో దెందుకూరు గ్రామసర్పంచ్, సొసైటీ చైర్మన్ కోటవెంకటకృష్ణవిజయశాంతి దంపతులు ఏర్పాటుచేసిన చేరికల సభలో పొంగులేటి అనుచరులు,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలనుండ మధిర,ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన వారని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో-కన్వీనర్ పొంగులేటిశ్రీనివాసరెడ్డి భట్టివిక్రమార్కల సమక్ష్యంలో కాంగ్రెస్‌పార్టీ కండువాలను కప్పుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సభలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ దేశంలో కార్పోరేట్‌శక్తులు,రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు చెందిన బడానేతలు,పెత్తందార్లు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రం 5లక్షల అప్పుల్లో కూరుకుపోయిందని, 9ఏళ్ళ బడ్జెట్ నిధులు ఏమయ్యాయో తెలియని విధంగా రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి అంశాల పరిస్థితి ఉందన్నారు. కెసిఆర్ అబద్దపు ,మాయమాటలను నమ్మే పరిస్థితి పోయిందన్నారు. ప్రజలకు వారి ఆకాంక్షలను నెరవేర్చే పార్టీ, వారికి సంక్షేమ,అభివృద్ధిని, సంపదను ప్రజలకు పంచే పార్టీ కాంగ్రెస్ అనేది స్పష్టమైందన్నారు. అవసరం కోసం ఏదైనా చేస్తాడని, పచ్చిమోసకారిగా ఇటీవల వామపక్ష సోదరులు ఓపక్క ఛీకొట్టగా, నీభ్రమలో,నీమోసపుమాటలతో ద్రోహానికి గురైన జిల్లాకు చెందిన మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు కూడా కెసిఆర్ వైఖరిని విమర్శించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరికి న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు కెసిఆర్ కుటుంబానికి ఉన్న ఆస్తులెన్ని, ఇప్పుడు ఏవ్యాపారాలు చేసారని లక్షలకోట్లు సంపాదించారని, ప్రజలను తొమ్మిదిన్నరేళ్ళుగా మాయమాటలతో మోసం చేస్తూ వస్తున్న కల్వకుంట్ల కుటుంబానికి మనమందరం చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎంపి రాష్ట్రప్రచారకమిటి కో-కన్వీనర్ పొంగులేటిశ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ బిజెపితో కలిసి పనిచేస్తున్నదనేందుకు ఖమ్మంలో జరిగిన బిజెపి సభే నిదర్శనమన్నారు.కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు సంక్షేమపథకాల డిక్లరేషన్‌ను ప్రకటిస్తుంటే





బిఆర్‌ఎస్ నేతల్లో సిఎం కెసిఆర్‌కు ఓటమిభయం పట్టుకున్నదని, సాధ్యంకాని హామీలంటూ విమర్శలు చేస్తూ పబ్బంగడుపుకుంటున్నారని విమర్శించారు. కెసిఆర్ 9ఏళ్లకాలంలో ఇచ్చిన హామీలను అమలుచేయలేక అబద్దాలతో మభ్యపెడుతూ పాలన చేసాడని, ఇప్పుడు ఆయన మాటలను నమ్మే పరిస్థితి పోయిందని తెలుసుకుని ఫాంహౌస్‌నుండి బయటకు వస్తున్నాడన్నారు. నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్దుల గెలుపుకు పాత కొత్త శ్రేణులు సమన్వయంతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏదైనా సమస్య ఉంటే నాకుగాని, పెద్దలు భట్టివిక్రమార్కకు గాని ఫోన్‌చేసి పరిష్కరించుకోవాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున మూడు మండలాల నుండి చేరికలు జరుగగా, తొలిసారి మధిర నియోజకవర్గంలోకి వచ్చిన పొంగులేటికి పార్టీ శ్రేణులు భారి ఎత్తున ఘనస్వాగతాన్ని పలికారు. భారీ మోటార్‌సైకిల్ ర్యాలీని నిర్వహించారు. మధిరలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయానికి చేరుకున్న పొంగులేటిశ్రీనివాసరెడ్డికి భట్టివిక్రమార్క సాదరంగా స్వాగతం పలకడంతో కాంగ్రెస్ కొత్త,పాత శ్రేణుల్లో జోష్ కనిపించింది. సూరంశెట్టికిశోర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళదుర్గాప్రసాద్, నియోజకవర్గ ఇంఛార్జ్ డా.కోటరాంబాబు, సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ పోట్లనాగేశ్వరరావు, సీనియర్ జిల్లా నాయకుడు రాయలనాగేశ్వరరావు, మూడు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## విజయ్‌కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం




ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 28

మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మత్స్యసంఘం సభ్యుడు దొప్ప విజయబాబు ఇటీవల మృతి చెందాడు. అతనికి కుటుంబానికి చేపల కాంట్రాక్టర్ మర్సకట్ల సంజీవరావు రూ.ఐదువేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. మత్స్య సహకార సంఘం సభ్యుడు దొప్ప వీరబాబు కుమారుడు విజయ్‌బాబు ఖమ్మంలో ప్రయివేటు ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నిషియన్ విధుల నిమిత్తం వెళ్లుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు దొప్ప భద్రాచలం, కొమ్మినేని శేషగిరి, దొప్ప ప్రసాద్, బోయిన లక్ష్మయ్య, మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు దొప్ప కొరివి వీరభద్రం, కొమ్మినేని ముత్తయ్య, పారా ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువులో నీళ్ళు ఖాళీ....

### తూములు ద్వారా వృధాగా పోతున్న నీరు ఆందోళన చెందుతున్న రైతులు



చింతకాని, ఆగస్టు 28, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన చింతకాని నల్లచెరువులో తూముల ద్వారా నీళ్ళను వృదాగా బయటకి పంపిస్తున్నారని తద్వారా పంటలు ఎండిపోయే పరిస్దితి ఉందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లచెరువు పరిధిలో ఉన్న రైతులు సోమవారం ఆందోలన వ్యక్తం చేశారు. ఈ చెరువు పరిధిలో దాదాపు 400ఎకరాలు పైగా ఆయకట్టు వరి పంటను వేసి



ఉన్నామని వారు తెలిపారు. వేసిన వరి పంట పొట్ట దశ కొచ్చే సరికల్లా చెరువులో ఉన్న నీళ్ళు ఇంకిపోవడం జరుగుతుందని వారు అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తూములు తెరుస్తూ నాళ్ళను బయటకు వాగుకి వదులుతున్నారని రైతులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. నీళ్ళను తూముల ద్వారా వదులుతున్నా గాని సంబంధించిన అధికారులు ఏ మాత్రం చర్యలు చేపట్టకపోవడం ఏంటని వారు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి చెరువులో నీళ్ళను వృధాగా పోనివ్వకుండా అట్టి గుర్తు తెలియని వ్యక్తులపై నిఘా పెట్టి వారిపై చర్యలు తీసుకొని రైతులను పంటలు ఎండిపోకుండా చూడాలని వారు కోరుతున్నారు.




## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీడీపీవో

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):



పాల్వంచ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల పంచాయతీ గంగమ్మకాలనీలోని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మధ్యగుంపు, పెనుకుడుచెలక, అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో కనకదుర్గ సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణీ, బాలింతలు బరువు తక్కువ ఉన్న పిల్లలు ఉన్న కుటుంబాలు సందర్శించి వారికి పోషణ స్థితి, వారికి పౌష్టికాహారం గురించి వివరించారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అశోక్ కుమారి, రత్నకుమారి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

## ముగ్గురు వైద్యాధికారుల బదిలీలు

**- సింగరేణి సీఎంవోగా డాక్టర్ సుజాత**

కొత్తగూడెం, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):

సింగరేణి సంస్థ ప్రధాన ఆస్పత్రితో పాటు పలు ఆస్పత్రుల్లో పనిచేస్తున్న ముగ్గురు వైద్యాధికారులను బదిలీ చేస్తూ చీఫ్ ఈఈ అండ్ సీఎస్ఆర్ కవితా నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలో అడిషనల్ సీఎంవోగా పనిచేస్తున్న డాక్టర్ సుజాతను సింగరేణి ప్రధాన ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా నియమించారు. అదే విధంగా ప్రధాన ఆస్పత్రిలో అడిషనల్ సీఎంవోగాఉన్న డాక్టర్ విక్టర్ వందనంకు ప్రధాన ఆస్పత్రిలో అడిషనల్ సీఎంవో (అడ్మిన్)గా నియమించారు. అదే విధంగా శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌కే8 డిస్పెన్సరీలో డిప్యూటీ సీఎంవోగా ఉన్న డాక్టర్ పి.రమేష్‌బాబును ప్రధాన ఆస్పత్రి డీవైసీఎంవో (బిల్స్ సెక్షన్)కు బదిలీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలో పనిచేస్తున్న సీఎంవో డాక్టర్ బి.వెంకటేశ్వరరావు ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో డాక్టర్ సుజాతను నియమించారు.

## నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందిని ఆదుకోవాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):

ఏఐటీయూసీ జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ... 16 ఏళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేసునతన్న స్టాఫ్ నర్సులు, ఎల్టీ, ఫార్మాసిస్టు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, స్వీపర్లు, శానిటేషన్ సిబ్బంది, చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, నేటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయక పోవడం శోచనీయమని అన్నారు. ఈ నెల 31 నుంచి తాము సమ్మె బాట పడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, మల్లికార్జున్, సునీత, వి.శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, పావని, అజ్మత్, సంగీత, ప్రశాంత్, సౌందర్య, సుమలత, లక్ష్మీ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిపై ఉక్కుపాదం

**- త్రీ టౌన్‌ను ఇప్పుడిప్పుడే సెట్ చేస్తున్న సీఐ**

**- అల్లర్లు, రౌడీషీట్లు, గొడవలు లేకుండా చేయడమే కర్తవ్యం**

**- ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తా**

**- కొత్తగూడెం త్రీటౌన్ సీఐ మురళి**

కొత్తగూడెం, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):

" ఇప్పటి వరకు ఒక లెక్క... ఇప్పుడు ఒకలెక్క... బాస్ వచ్చాడంటే ట్రెండ్ సెట్ చేయక మానరు... ముందు చేసిన వారు ఏం చేశారో నాకు అవసరం లేదు... నేను ఉన్నన్ని రోజులు అంతా మార్చడమే నా పని... నేను ధరించిన ఖాకీ యూనీఫాంకు న్యాయం చేస్తా..." అంటూ సింగం-3లా గర్జిస్తున్నారు కొత్తగూడెం త్రీటౌన్ సీఐ మురళి సార్... తన పరిధిలో అవినీతి అక్రమాలకు తావులేకుండా... ఎవరికీ అన్యాయం జరగకుండా... న్యాయం కోసం వచ్చే వారికి నేనున్నా అని వారికి అండగా నిలిచేందుకు కదిలారు... యంగ్‌టైగర్.. డైనమిక్ పోలీస్ అధికారి మురళి... కొత్తగూడెం త్రీటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తన లిమిట్స్‌లో అవినీతి అక్రమాలు జరగకుండా, భూకబ్జాలకు తావులేకుండా చూస్తున్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, వారు అసాంఘిక కార్యకలాపాలు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు చేయకుండా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రవర్తన మార్చుకున్న వారి పేర్లను రౌడీషీట్ల నుంచి తొలగించడం జరుగుతుందని కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. తాను రాక ముందు త్రీటౌన్ ఎలా ఉన్నాకానీ... తాను వచ్చిన తర్వాత ట్రెండ్ సెట్ చేస్తున్నారు. "ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించాలి... కార్లు రోడ్లపై నడవాలి... లిమిటెడ్ స్పీడ్‌తోనే వెళ్లాలి... ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దు.. మైనర్లకు బైక్‌లు ఇవ్వొద్దు... ప్రజలు ఫుట్‌పాత్‌లపై నడవాలి... మద్యం తాగి వాహనాలు నడపొద్దు..." అంటూ మృదు స్వభావంతో చెప్తే వినరని ఆయన తన స్టైల్‌లో జవాబు చెప్తు అసలు సిసలైన పోలీస్ అంటే ఇలానే ఉండాలంటూ చెప్పకనే చెప్పున్నారు... గడియారంలో సమయం ఎలా కరెక్టుగా చూపిస్తుందో... అదే విధంగా తన లిమిట్స్‌లో పనులు జరుగుతున్నాయని, అసలు వివాదాలకు తావు లేకుండా ఆయన అన్నింటినీ సెట్ చేసేస్తున్నారు...



**- త్రీ టౌన్‌ను ఇప్పుడిప్పుడే సెట్ చేస్తున్న సీఐ...**

త్రీటౌన్ సీఐ మురళి బాధ్యతలు చేపట్టిన తర్వాత త్రీటౌన్ పూర్తిగా మారిపోయిందనే చెప్పాలి... తన లిమిట్స్‌లో బెల్టు షాపులకు వార్నింగ్, బెల్టు షాపుల వద్ద న్యూసెన్స్ జరిగితే ఊపేక్షించేది లేదంటూ హుకుం జారీ చేశారు. అదే విధంగా త్రీటౌన్ పరిధిలో అన్నింటిని సెట్ చేస్తున్నారు. అంతా చేంజ్ చేశారు... సెటిల్ మెంట్‌లు, పంచాయతీలు లేవు. బయట గొడవలు తగ్గిపోయాయి... సెటిల్‌మెంట్‌లు లేవు. రాత్రి 11 గంటలకే బార్‌షాపులు క్లోజ్ అవుతున్నాయి. అందరికీ వార్నింగ్ ఇచ్చారు. రౌడీషీటర్లకు అవగాహన కల్పించారు. అసలు ఏదైనా చిన్న చిన్న గొడవలతో, అర్థంపర్థం లేని తగాదాలు చేసుకొని పోలీస్ స్టేషన్ గుమ్మం తొక్కొంటేనే ప్రజలు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారు.. అంటే సార్ ఎంత పవర్‌ఫుల్లో చెప్పవచ్చు. ఇటీవల కొంతమంది మైనర్లు క్రికెట్ ఆడుకొని గొడవకు దిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వారి తల్లిదండ్రుల ఎదుట కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా వారి భవిష్యత్తు ఎలా ఉండాలో ఆయన చూపించారు. ఈ సంఘటన తర్వాత చాలా వరకు గొడవలు లేవనే చెప్పాలి. ఆయన అడుగుపెట్టిన తర్వాత సమయానికి అన్ని జరుగుతున్నాయనే చెప్పాలి. మండలంలో గంజాయి రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు ఆయన చర్యలు తీసుకుంటున్నారు. రాత్రంతా తెరిచి దర్జాగా మందు అమ్ముకునే బార్ షాపులు ఇక సమయానికే కట్టేస్తున్నారు. ఎక్కడా ఎలాంటి న్యూసెన్స్ లేకుండా, రౌడీషీటర్లు ఎలాంటి అల్లర్లు, గొడవలు చేయకుండా ఉండేందుకు ఆయన ముందే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆదేశాలు జారీ చేయడంతో వారు కూడా అనవసరంగా గొడవలు, అల్లర్లు చేయడం లేదు. ఇలాంటి డైనమిక్ సీఐ త్రీటౌన్‌కు రావడం గర్వకారణం అంటూ ప్రజలు చెప్పున్నారు.

## అశోక్‌నగర్‌లో చోరీ

**నగదు, బంగారం మాయం**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):



మండలంలోని అశోక్‌నగర్ గ్రామ పంచాయతీలో కోటేశ్వరరావు అనే వ్యక్తికి కుటుంబ సభ్యులు అందరూ శుభకార్యం నిమిత్తం ఆదివారం బంధువుల ఇంటికి వెళ్లారు. సోమవారం తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులు తీసి చూసే సరికి బీరువా తాళం పగులగొట్టి ఉండటాన్ని చూసి పరిశీలించగా రూ.1.80 లక్షల నగదుతో పాటు రెండు తులాలు బంగారం, 10 తులాల వెండి పోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న సీఐ పెద్దన్నకుమార్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్‌లు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంని పిలిపించి ఆధారాలను సేకరించారు. సీసీఎస్ సీఐ బెల్లం సత్యనారాయణ, ఎస్సై సుమన్ పరిశీలించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్‌ను వివరణ కోరగా... ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే దొంగలను పట్టుకొని రికవరీ చేస్తామని అన్నారు.

## పదిలో మెరిట్ సాధించిన వారికి స్కాలర్‌షిప్పుల పంపిణీ

పాల్వంచ, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):




పాల్వంచలోని ఇందిరా ప్రియదర్శిని పాఠశాలలో 2022-23 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు వంగలా ట్రస్టు వారిచే మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేఎల్ఆర్ ఇనిస్టిట్యూట్స్ చైర్‌పర్సన్ కే.నాగమణి, కో ఆర్డినేటర్ అబ్దుల్ జలీల్‌షేక్, హెచ్ఎం సుమతిలు విద్యార్థులను అభినందించారు. ఒక్కొక్క విద్యార్థికి రూ.10 వేల చొప్పున 8 మందికి ప్రతిభ కనపర్చిన వారికి చెక్కులను అందజేశారు.

## విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటాలు

భూపాలపల్లి, ఆగస్టు28, (ప్రభాతవార్త)

విద్యుత్ అమరవీరుల స్పూర్తితో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. జిల్లా కార్యాలయంలో సోమవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో అనాటి సీఎం చంద్రబాబునాయుడు పరిపాలనలో ఏపీఎస్ ఈబీని మూడు ముక్కలు చేయొద్దని పేదలపై భారం మోపారన్నారు. ప్రపంచ బ్యాంకు జీతగాడు చంద్రబాబు మోసగాడని సీపీఎం పార్టీతో పాటు ఇతర వామ పక్షాలతో కలసి సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు ఊడిగం చేయటం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావటం జరిగిందని, 49 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చటం జరిగిందని అన్నారు. దళిత గిరిజనుల హక్కులను కాపాడటం కోసం సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రకటించారు. నాయకులు రమేష్, శేఖర్, కోమల, అశోక్, రమేష్, రజిత,పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**- బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బహుజనుల జీవితాల్లో వెలుగులు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*చుంచుపల్లి, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):* అగ్రవర్ణ పార్టీలకు, అగ్రవర్ణ పార్టీల నాయకులకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చుంచుపల్లి తండాలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఎందుకు సీఎం కావాలి అనే కరపత్రాలు పంపిణీ చేశారు. జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆరు నెలల ముందే సీఎం అభ్యర్థిగా ప్రవీణ్‌కుమార్‌ను ఎందుకు ప్రకటించింది.? అతను ఆరున్నర సంవత్సరాల ప్రభుత్వ సర్వీస్ కాలం మిగులుండగానే అత్యున్నత ఐపీఎస్ ఉద్యోగానికి ఎందుకు రాజీనామా చేశారనే పరిణామాలన్నీ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. గత 70 ఏళ్ల పైగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణలో కేవలం ఆధిపత్య వర్గాల నాయకులే సీఎంలు అయ్యారని, 90 శాతానికి పైగా ఉన్న బహుజనులు మాత్రం అడుగడుగునా తొక్కి వేయబడి కేవలం కూలీలుగా జీవిస్తున్నారని, తరతరాలుగా మన తాతలు, తండ్రులు కూలీ పని మీద ఆధారపడి బతుకుతుంటే ఆదిపత్య వర్గాలు మాత్రం మన భూములు గుంజుకొని పంప్‌హౌస్‌లు కట్టుకున్నారని, ఇంకెంతకాలం మోసపోదామన్నారు. ఇకనైనా ప్రజలు మేల్కొని తమకు ఎవరి ద్వారా అయితే న్యాయం జరుగుతుందో వారినే ఎన్నుకోవాలని, బీఎస్పీకి అధికారం ఇస్తే బహుజనుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. సాయి, మాలోత్ వీరు నాయక్, భూక్యా శంకర్, భీముడు, కవిత, లక్ష్మీలు పాల్గొన్నారు.

## డిపార్ట్‌మెంట్ అయినా రూల్స్ పాటించాల్సిందే: ట్రాఫిక్ ఎస్సై

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):* డిపార్ట్‌మెంట్ అయినా రూల్స్ పాటించాల్సిందేనని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ అన్నారు. సోమవారం కొత్తగూడెం పోస్టాఫీస్ నుంచి రుద్రంపూర్ వరకు హైవే రోడ్‌లో ట్రాఫిక్ చెకింగ్‌లో భాగంగా ట్రాఫిక్ ఎస్సై తన సిబ్బందితో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి హెల్మెట్ ధరించకుండా, నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణించే వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగానే కొత్తగూడెం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నందున ఫైన్ విధించి కౌనిసలింగ్ ఇచ్చారు. టూ వీలర్‌పై ప్రయాణించేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవడం మర్చిపోవద్దని, తమ భద్రత ముఖ్యమైందని తమ కుటుంబాల కోసం ఆలోచించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసుల్లు సహకరించాలని కోరారు.

## రామచంద్ర కాలేజీలో ఎన్‌సీసీ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):* మండలంలోని స్థానిక శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జిల్లాకు సంబంధించిన డిగ్రీ విద్యార్థులకు ఎన్‌సీసీ బీఅండ్‌సీ సర్టిఫికెట్‌కు సంబంధించి ఎన్‌సీసీ ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించారు. ఈ ఎన్‌రోల్‌మెంట్ టెస్టు సంబంధించి 11వ తెలంగాణ బెటాలియన్ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్, సుబేదార్ మేజర్ లలిత్ సింగ్, పీఐ స్టాఫ్ ఎన్సీసీ ఆఫీసర్ డాక్టర్ మధు, ఇతర కాలేజీ ఎన్‌సీసీ ఆఫీసర్లు, కళాశాల ప్రిన్సిపాల్ హవీలా, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌కు తరలిన ముంపు బాధితులు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):*




చర్ల మండలం గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలైన గుంపెన గూడెం, కేశవాపురం, కొత్తపల్లి, ఆనందకాలనీ, లింగాపురం గ్రామాల ప్రజలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తరలి వచ్చారు. గోదావరి వచ్చిన ప్రతీ ఏడాది అనేక సందర్భాల్లో ముంపు బాధితులు ముంపు బాధితులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఎత్తైనతన ప్రదేశాల్లో ఇంటిస్థలాలు నిర్మిస్తామని ప్రభుత్వం చెప్పి మర్చిపోతోందని, తమకు న్యాయం చేయాలంటూ వారు వేడుకున్నారు. సుమారు 300 మంది కలెక్టరేట్‌కు వచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. దీంతో కలెక్టర్ స్పందించి మీకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, మచ్చా రామారావు, పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలాజీ, శ్యామల వెంకట్, పూనెం సత్యనారాయణ, కుర్సం రాంబాబు, గుద్దేటి రాణి, ఇసంపల్లి భద్రకేళి, గోపమ్మ పాల్గొన్నారు.

# వర్కర్స్ యూనియన్ కేంద్ర నూతన కమిటీ ఎన్నిక







*కొత్తగూడెం టౌన్, (ప్రభాతవార్త):* ఇటీవల గోదావరిఖనిలో జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 16వ మహాసభలో కేంద్ర నూతన కమిటీ ఎన్నికైంది. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులుగా వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా మిర్యాల రంగయ్యలు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉప ప్రధాన కార్యదర్శులుగా సారయ్య, వీరభద్రం, వైవీ రావు, ముస్కె సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎల్. ప్రకాష్, ఎం.వెంకటస్వామి, కేంద్ర కార్యదర్శులుగా వంగా వెంకట్, బాజీ సైదా, వై.రాంగోపాల్, మోటపలుకుల రమేష్, అక్బర్ ఆలీ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వి.మల్లికార్జున్, జి.వీరస్వామి, జూపాక రాంచందర్, స్వామి, యూనియన్ సలహాదారుగా దమ్మాలపాటి శేషయ్య, కోశాధికారిగా సోమయ్యతో పాటు 43 మందిని యూనియన్ కార్యదర్శులుగా, 147 మందిని కౌన్సిల్ సభ్యులుగా యూనియన్ ప్రతినిధులు ఎన్నుకున్నారు. వీరిలో కొత్తగూడెం నుంచి ఐదుగురు ఉన్నారు. కాంట్రాక్టీకరణ, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ, నూతన భూగర్భ గనుల ఏర్పాటు, కార్మిక చట్టాల అమలు, చట్టాల కుదింపుకు వ్యతిరేకంగా, గుర్తింపు సంఘం ఎన్నికలు, వేజ్‌బోర్డు, ఏరియర్స్ చెల్లింపు లాంటి అంశాలపై మహాసభ తీర్మానం చేసినది. వీటిపై దశలవారి ఆందోళనలకు పూనుకుంటామని యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి వంగా వెంకట్ తెలిపారు.




## కలెక్టరేట్‌లో ప్రజావాణి

**- విజ్ఞప్తులు స్వీకరించిన కలెక్టర్ ప్రియాంక**

*కొత్తగూడెం, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):*



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ధరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మట్లాడి సమస్య స్వభావాన్ని తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యనగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



*చుంచుపల్లి, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):* చుంచుపల్లి మండలం ఆర్యవైశ్య పెద్దలు చందా మల్లేషం పెద్ద కుమార్తె చందా ప్రియాంక హైదరాబాద్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు. మండల ఆర్యవైశ్య సంఘం తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## నేడు ప్రకాశం స్టేడియంలో చలో మైదాన్ ప్రోగ్రాం

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):* రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం జిల్లా వారి ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఛలో మైదాన్ ప్రోగ్రాంను ఈ నెల 29వ తేదీన ప్రకాశం స్టేడియంలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడినడ అన్నారు. జిల్లాలోని అన్ని స్పోర్ట్స్ అసోసియేషన్ల ప్రెసిడెంట్‌లు, సెక్రటరీలు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మండలంలో జనసేన నేత పర్యటన

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - (ప్రభాతవార్త):* మండలంలోని జయశంకర్ కాలనీ, గిరిప్రసాద్ కాలనీ గ్రామాల్లో జనసేన నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తీక్ పర్యటించారు. కాలనీల్లో సీసీ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నిగ మనించి మీకు న్యాయం జరగాలంటే జనసేనను గెలిపించాలని కోరారు. కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్, బన్నీ, కృష్ణ, శిఖర్, అరవింద్, మధులు పాల్గొన్నారు.



# ఆద్యాంతం .. రామకీర్తనలతో శాస్త్రోక్తంగా రామకోటి పుస్తకాల నిమజ్జనం

**-శ్రీరామనామంతో ధ్వనించిన భద్రాచలం పురవీధులు**

**-శ్రీరామకోటి నిమజ్జనంలో వందలాది సంఖ్యలో పాల్గొన్న రామభక్తులు**





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి వారిని తరిస్తూ భక్తి, శ్రద్ధలతో జపిస్తూ రాసిన శ్రీరామకోటి పుస్తకాలను సోమవారం వందలాది మంది భక్తుల శ్రీరామ హర్షధ్వనాల మధ్యలో పవిత్ర గౌతమీ నదిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. వివరాలలోకి వెళితే .. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి భక్తులచే సమర్పించబడిన శ్రీరామకోటి పుస్తకాలను సాంప్రదాయబద్ధంగా మంగళ వాయిద్యాములతో అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణముల నడుమ దేవస్థానం నుండి ప్రారంభించి భద్రాచలం పురవీధుల మీదుగా ప్రత్యేకంగా అలకరించిన భారీ వాహనంపై ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి గోదావరి వారధిపై నుండి పవిత్ర గౌతమీనదిలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి చేతులమీదుగా నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని ఆద్యాంతం .. రామభక్తిలో తేలియాడారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గోదావరి నదిపూజ, రామకోటి పుస్తక పూజ, నదీహారుతులను నిర్వహించి తదుపరి రామకోటి పుస్తక నిమజ్జనోత్సవము జరిపారు. శ్రీరామకోటి నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. భద్రాచలం వారధి మీదుగా వాహనాల రద్దీ వలన ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా స్థానిక ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ఎస్సీఆర్పీలు పాఠశాలలో నిర్వహణ చాలా బాధ్యతగా ఉండాలి

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ**

భద్రాచలం ప్రభాతవార్త:


గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలలో నిర్వహణ చాలా బాధ్యతగా తీసుకొని గిరిజన చిన్నారుల భవిష్యత్తును బాగుపడే విధంగా సంబంధిత ఎస్సీ ఆర్పిలు శ్రద్ధ వహించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. సోమవారం పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఆదేశాల మేరకు, జిపిఎస్ పాఠశాలల నిర్వహణ, విద్యాభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్‌సిఆర్‌పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే ఎస్సీ ఆర్‌పిలకు పలు సూచనలు ఇస్తూ ఎస్‌సిఆర్‌పిల పరిధిలోని జిపిఎస్ పాఠశాలలను సంబంధిత ఎస్సిఆర్పిలు పర్యవేక్షిస్తూ ఉండాలని, పాఠశాలల్లో గిరిజన చిన్నారులకు ఇబ్బందులు ఏమైనా ఉన్నవి, లేనిది సంబంధిత ఉపాధ్యాయుడునీ, పిల్లలను అడిగి తెలుసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పైఅధికారుల దృష్టికి తీసుకొని రావాలని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే పాఠశాలల్లో స్వచ్ఛమైన మంచినీరు, కరెంట్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేటట్టు చూడాలని, పిల్లలకు సమయానుకూలంగా అల్పాహారం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది, లేనిది గమనించాలని, ముఖ్యంగా పిల్లల చదువుపై మాత్రం ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని, చెత్తాచెదారం ఏమీ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పాఠశాలపైన నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. పిల్లలకు సాధన బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని, అలాగే స్టడీ మెటీరియల్ కూడా అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, జిసిడిఓ అలివేలు మంగతాయారు, సంబంధిత ఎస్‌సిఆర్‌పిలుపాల్గొన్నారు.





## ఇంటర్‌నేషనల్ చెస్ పోటీలలో భద్రాద్రి బాలికకు తృతీయ స్థానం

భద్రాచలం, ప్రభాతవార్త :

హైద్రాబాద్‌లో ఆగష్టు 25 -27వ తేదీల్లో జరిగిన స్లాన్ ఫస్ట్ ఇంటర్నేషనల్ బిలో 1600 ఫైడ్ రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో 2023లో భద్రాచలం గిరిజన గురుకులం కళాశాల ఆఫ్ ఎక్సలెన్స్‌లో మొదటి సంవతసరం ఎంపీపీ గ్రూప్ చదువుతున్న బానోతు ధనుశ్రీ 15 సంవత్సరాల విభాగంలో థర్డ్ ప్లేస్‌ను సాధించింది. ట్రోఫీతో పాటు ఈ విద్యార్థిని రూ.8వేల నగదును, మెరిట్ సర్టిఫికెట్‌ను కూడా కైవసం చేసుకుంది. ఇంటర్నేషనల్ స్థాయి టోర్నమెంట్‌లో ప్రతిభ కనపర్చి మూడవ బహుమతి సాధించడం పట్ల భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్, భద్రాచలం ఐటిడిఏ ఏపీవో (జనరల్) మరియు గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి డేవిడ్‌రాజ్ ప్రశంసించారు. కాగా కళాశాలలో సోమవారం రిగిన సమావేశంలో ఈ విద్యార్థిని ప్రిన్సిపల్ ఎం.దేవదాస్, కళాశాల స్టాఫ్ సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి



**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఐటిడిఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అదికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విదంగా చర్యలు తీసుకోవాలనిఆయన ఆదేశించారు. గిరిజన దర్బార్‌లో ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, గురుకులం పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కొరకు, గురుకులం పాఠశాల సీట్ల మార్పిడి కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు



వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువుల చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, పోడు భూములు పట్టాలు ఇప్పించుట, ఆన్‌లైన్‌లో పొందుపరుచుట కొరకు, రైతు బంధు రుణం ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజన ఆర్జీలు సమర్పించారని ఆయన తెలుపుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి విడదల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ ఇంచార్జ ఆర్సీవో గురుకులం డేవిడ్‌రాజ్, ఏవో భీమ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌వో సురేష్‌బాబు, ఉద్యానవనాధికారి అశోక్‌కుమార్, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య, ఏపీవో పవర్ మునీర్‌భాష, ఏడీ అగ్రికల్చర్ భాస్కరణ, హెచ్‌ఈవో దుర్గయ్య, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది వెంకటేశ్వర్లు, సుగుణ, మణికుమారి, స్వాతి, వరలక్ష్మి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యుత్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా పోరాడటమే బషీర్బాగ్ అమరులకు ఇచ్చే ఘననివాళి

**-మాజీ ఎంపీ మిడియం బాబురావు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న కేంద్ర విద్యుత్ సవరణ చట్టం 2023కు వ్యతిరేకంగా పోరాడటమే బషీర్బాగ్ అమరవీరులకు మనమిచ్చే ఘననివాళి అని సీపీయం సీనియర్ నాయకులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు డా.మిడియం బాబురావు అన్నారు. గడ్డం స్వామి అధ్యక్షతన బషీర్బాగ్ అమరవీరుల వర్ధంతి సభ జరిగింది. ముందుగా బషీర్బాగ్ అమరవీరుల చిత్రపటానికి డా.మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నాటి పాలకులు ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు విద్యుత్ రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలకు వ్యతిరేకంగా ఆనాడు సీపీయం, సీపీఐ, వామపక్ష ప్రజాసంఘాలు, కాంగ్రెస్ ఐక్యంగా ఉద్యమించాయని ఆ ఉద్యమాన్ని నాటిపాలకులు అణచివేసేందుకు బషీర్బాగ్‌లో కాల్పులు జరిపి ముగ్గురు అమరవీరుల ప్రాణాలను బలికొన్నారని అన్నారు. నాటి బషీర్‌భాగ్ పోరాటం విద్యుత్ రంగంలో దశాబ్ధకాలం పాటు సంస్కరణలు రాకుండా నిలువరించగలిగిందని ఆయన అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అంతర్జాతీయ, జాతీయ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు విద్యుత్ సవరణ చట్టం 2023ను తీసుకొస్తుందని అన్నారు. అందులో భాగంగానే విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ మొదలగు ముఖ్యమైన అంశాలను రాష్ట్రాల హక్కుల నుండి తొలగించి కేంద్రం చేతిల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇది రాజ్యాంగ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. కేంద్ర విద్యుత్ సవరణ 2023 చట్టంకు వ్యతిరేకంగా పోరాటడమే బషీర్‌భాగ్ అమరవీరులకు మనం ఇచ్చే ఘననివాళి అని, అందుకు ప్రజలు సంసిద్ధత కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, పట్టణ కమిటీ సభ్యులు భూపేంద్ర, పార్టీ కార్యకర్తలు సతీష్, రవి, నాగమ్మ, శంకర్ పాల్గొన్నారు.

# ఆపదలో అపన్నహస్తం



ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త :
యూనియన్‌లో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఏలాంటి ఆపద వచ్చిన టీయుడబ్ల్యుజే (టీజేఎఫ్) యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటోందని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రావి అన్నారు. యూనియన్‌కు నమ్ముకుని, యూనియన్ బలోపేతం కొరకు తమ వంతు బాధ్యతగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఏలాంటి ఆపద వచ్చిన, అనారోగ్య బారిన పడిన వారికి యూనియన్ ఆనవాయితీగా గత కొన్నేళ్ళుగా తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తూ అపన్నాహస్తంగా నిలుస్తుందని తెలిపారు. టీవీజేఏలో సభ్యునిగా ఉన్న వీ6 టీవీ ఛానల్ ఉమ్మడి జిల్లాల వీడియో జర్నలిస్టు అర్షద్‌కు పని ఒత్తిడి కారణంగా గత కొన్ని రోజుల క్రితం తీవ్ర అనారోగ్యం బారిన పడిన విషయం యూనియన్ దృష్టికి వచ్చింది. దీనిలో భాగంగా తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్ (టీవీజేఏ) జిల్లా అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన తోటి జర్నలిస్టులతో కలిసి సోమవారం ఖమ్మం నగరంలోని తుమ్మలగడ్డ ఏరియాలో నివాసం ఉంటున్న కెమెరామెన్ అర్షద్ స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన, కార్యదర్శి చిర్రావి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు జర్నలిస్టులతో కలిసి కెమెరామెన్ అర్షద్‌కు రూప 10వేలు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యం చాటుకున్నారు. అర్షద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అర్షద్‌కు మనోధైర్యం కల్పించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీడియో జర్నలిస్టులు షేక్ ఫయాజ్, వృద్ధి, యూసుఫ్, కల్లూరి గణేష్, సునీల్ , నాగేశ్వరరావు, నరేష్, రవి, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సహాయ కార్యదర్శి జానీపాషా, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్‌బాబు, కొరకొప్పుల రాంబాబు, యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టెంజు నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ముత్యాల కోటేశ్వరరావు, సాయి, యూనియన్ మీడియా ఇన్‌చార్జీ పి తిరుపతిరావు, వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్టు అర్షద్‌కు ఆర్థిక సహాయం
### జర్నలిస్టులకు అండగా టీయుడబ్ల్యూజే టీజేఎఫ్






## గురుకులంలో కండ్లకలకల టాబ్లెట్లు పంపిణీ

భద్రాచలం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్, ఐటీడీఏ ఏపీవో జనరల్ ఇంచార్జ్ ఆర్‌సీవో డేవిడ్‌రాజ్‌ల ఆదేశాలతో సోమవారం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో కండ్ల కలకల విద్యార్థినిలకు టాబెట్లు పంపిణీ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి హోమియో వైద్యులు డా.బీ.వెంకటేశ్వర్లు బాలికలకు కండ్ల కలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే ఈ వైరస్ భారి నుండి బయటపడవచ్చునని తెలిపారు. పరిశుభ్రత చర్యలు చేపడితే వ్యాధులు దూరం అవుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకులం కళాశాల ప్రిన్సిపల్ ఎం.దేవదాస్, ఫార్మాసిస్టు డీ.రత్నవళి, సిబ్బంది విజయ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, స్టాఫ్ పాల్గొన్నారు.

## కంటివైద్య పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా, ఆర్ట్‌పుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు నేత్రాలయం కంటి ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ఖచ్చితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని తద్వారా దృష్టి లోపాలు సరిచేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, లక్ష్మణ్, నేత్రాలయ వైద్యులు డాక్టర్ ఎన్.రమేష్, డాక్టర్ బి.రాజేష్, ఆర్ట్‌పుల్‌నెస్ నోడల్ కో-ఆర్డినేటర్ వి.బాలకృష్ణ, శంకరయ్య, శ్రీనివాస్, లక్ష్మీ పాల్గొన్నారు.



## వ్యవసాయంలో ఎక్సలెంట్ విద్యార్థులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :
మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులు సోమవారం వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామంలో పంట పొలాలు సందర్శించి స్వయంగా పొలం పనులు నారు పీకి నాటు వేసే పనులు నిర్వహించారు. విద్యార్థులు రైతు వేషధారణలో పొలాలకు వచ్చి పొలం పనులు నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. రైతుల శ్రమ, కష్టాన్ని స్వయంగా గుర్తించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఛైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ రైతు పొలంలో గింజ వేసిన దగ్గర నుండి ఇంటికి బియ్యం తెచ్చే వరకు ఎంతో కష్టపడతారని వారి కష్టాన్ని తెలుసుకునేందుకే విద్యార్థులకు వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఖాదర్ షరీఫ్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, ప్రిన్సిపాల్ సమియా నయ్యర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి వరద ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం కల్పించాలి



### -సీపీయం ఆధ్వర్యంలో ర్యాలీ
### కలెక్టరేట్ ముందు ధర్నా

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త, ప్రతినిధి :-
గోదావరి ముంపు గ్రామాల ప్రజలకు ముంపు లేని మెరక ప్రాంతంలో ఇంటి స్థలం కేటాయించాలని గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చర్ల మండలానికి చెందిన గోదావరి ముంపు బాధితులతో ఎల్.వీ.ప్రసాద్ హాస్పిటల్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా మాట్లాడుతూ .. చర్ల మండలంలో గత కొత్తపల్లి, కేశవాపురం, గంపెనగూడెం, ఆనందకాలనీ, జీ.పల్లి, గ్రామాలు గోదావరి వరదలు వచ్చిన ప్రతి సారి ముంపుకు గురవుతున్నాయని, వరదలు వచ్చిన ప్రతిసారి అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి మెరక ప్రాంతంలో ఇంటిస్థలాలు ఇస్తామని వాగ్దానం చేసి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారని కానీ ఇప్పటి వరకు ఇంటిస్థలాలు కేటాయించలేదని, మండలంలో తహసిల్దార్‌కు ఎంపీడీవోకు, గోదావరి వరదల పర్యవేక్షణకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు, జాయింట్ కలెక్టర్‌లకు పలు మార్లు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని, కానీ ప్రభుత్వ అధికారులు ఎవ్వరూ సమస్యను పట్టించుకోవడం లేదని, సమస్య పరిష్కారం దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీతమ్మసాగర్ పూర్తి చేస్తే ముంపు ప్రమాదం మరింత తీవ్రమవుతుందని, గ్రామాలు జలసమాధి అవుతాయని అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించని కారణంగా చర్లలో కాలనీ, పంచాయతీలలో గల 117 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమి గుట్ట మీద చిన్న చిన్న తప్పులు తొలగించుకుని ఆ భూమిని శుభ్రం చేసుకుని, గోదావరి వరద ముంపు బాధితులు గుడెలు వేసుకుని అక్కడే నివాసముంటున్నారని వారికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కావున గుడెలు వేస్తున్న ప్రభుత్వ భూమిని వెంటనే సర్వే చేయించి ప్రతి వరద బాధిత కుటుంబానికి 5 సెంట్లు ఇంటిస్థలం కేటాయించాలని, అలాగే గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని, తద్వారా గోదావరి వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, నాయకులు కొమరం కాంతారావు, మచ్చ రామారావు, పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలాజీ, శ్యామల వెంకట్, పూనెం సత్యనారాయణ, కుర్సం రాంబాబు, గుద్దేటి రాణి, ఇసంపల్లి భద్రకేళి, గోపమ్మ, కొత్తపల్లి, కేశవాపురం, గుంపెనగూడెం, ఆనందకాలనీ, జీ.పీ.పల్లి గ్రామాల గోదావరి వరద ముంపు బాధితులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు సంతోష్‌ను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హైదరాబాద్ ప్రగతి భవన్ నందు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను కలిసినట్లు సోమవారం తెలిపారు. ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు అన్ని మొక్కలు పెరిగి గ్రీన్ కవర్ బాగా పెరిగిందని ప్రత్యేకంగా ఎంపీ సంతోష్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.




## నూతన తహశీల్దార్‌కు సన్మానం

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండల నూతన తహశీల్దార్‌గా ఏ నరేష్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల పరిధిలోని మీసేవా నిర్వాహకులు సోమవారం తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన సేవలపై సలహాలు సూచనలు కావాలంటే తనను నేరుగా కలిసి అనుమానాలను తీర్చుకోవాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిచ్చిన అప్లికేషన్స్ ను వెంటనే కార్యాలయానికి పంపిచాలని సూచించారు. ఆదార్ ఎంన్రోల్‌మెంట్ సెంటర్ మండలంలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మీసేవా నిర్వాహకులు తెలుపగా సానుకూలంగా స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకేళతానని తెలిపారు.

## స్నేహితుడి వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

అశ్వాపురం,ఆగస్టు28,ప్రభాతవార్త.



సీతమ్మసాగర్ నిర్మాణపనులు చేపడుతున్న ఎల్ అండ్ టి కంపెనీలో పనిచేస్తున్న అమెర్దా కాలనీకిచెందిన కాశిమల్ల రఘుకు ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. అతని ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని సోమవారం అమెర్దా పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో బాధితుని వైద్య ఖర్చులకు కొంతమొత్తాన్ని నగదు రూపంలో అందజేశారు. మోదుగు వంశీ,బేతం హేమంత్‌రాజ్,మేకల బన్ను,మేకల సందీప్,మోదుగు రంజిత్ కొండ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

అశ్వాపురం,ఆగస్టు28,ప్రభాతవార్త.

మణుగూరు తహశీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాఘవరెడ్డిని సోమవారం ఆయన కార్యాలయంలో దోసపాటి చారిటబుల ట్రస్ట్ నిర్వాహకులు,శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం,జ్ఞాపికను అందజేశారు.



## ఏజెన్సీలో గిరిజనేతరులకు గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలి

### -జిల్లా కలెక్టర్‌కు మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



పినపాక ఏజెన్సీలోని గిరిజనులతోపాటు గిరిజనేతరులకు గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని, గిజనేతర రైతులకు మాన్వల్ ఫహాణీలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు మణుగూరు మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ కలిసి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్ల గిరిజనేతర పైదలకు అందలేదని అనేక మంది ఇళ్ల ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని మణుగూరు, పినపాక , అశ్వాపురం, బూర్గపాడు మండలాల్లో వరదల వల్ల ఇండ్లు కూలిపోయాయని గోదావరి వరద ముంపు పొంచి ఉందని గిరిజనులతోపాటు గిరిజనేతరులకు గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని, అదే విధంగా వారి భూములకు రుణాల కోసం మాన్వల్ ఫహాణీ ఇవ్వాలని ఆమె కోరినట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములపై ఉమ్మడి సర్వే చేపట్టాలని వినతి

అశ్వాపురం,ఆగస్టు28,ప్రభాతవార్త.

జూన్23న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జారీచేసిన ఆదేశాలను పాటిస్తూ జగ్గారం పరిధిలోని సర్వేనెంబర్ 400భూములపై ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించాలని,190భూమలును గుర్తించి స్వంత ఇంటిస్థలం లేని పేదలకు కేటాయించాలని కోరుతూ సోమవారం భారతీయ సర్వసమాజ్ మహాసంఘ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎం రమాదేవికి వినతిపత్రం అందజేశారు.స్పందించిన తహశీల్దార్ మూడు రోజులలో సర్వే నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊకె చిట్టెమ్మ,సాయిప్రవీణ్,పరడబోయిన సోమలింగం,కందాల వెంకన్నతో పాటు 300మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువుల యాజమానులపై పోలీసులకు ఫిర్యాదు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై సంచరిస్తున్న గోవులను గోసంరక్షణ కేంద్రాలకు తరలించాలని, పశువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమానులపై చర్యలు తీసుకోవాలని మణుగూరు పోలీసు స్టేషన్‌లో సోమవారం నేనుసైతం సోషల్ రెస్పాన్సిబులిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భూక్య ప్రసాద్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పశువులను నిర్లక్ష్యంగా యాజమానులు రోడ్లపై వదిలేయడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో గోవులు మృతి చెందుతున్నాయని సోమవారం కూడా రోడ్డు ప్రమాదంలో లేగదూడ చనిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

**పశువులను రోడ్లపై వదిలేస్తే చర్యలు :**మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై పశువులను నిర్లక్ష్యంగా వదిలేసిన యాజమానులపై చర్యలు తీసుకుంటామని పశువులను వారి సంరక్షణలో ఉంచుకోవాలని మణుగూరు సీఐ పి.బాలాజీవరప్రసాద్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. కొంత మంది పశువులను నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల రోడ్డుపై తిరుగుతున్నాయని, రాత్రివేళలో ప్రమాదాలు జరిగి పశువులు చనిపోతున్నాయన్నారు. ఎవరైనా పశువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## బొగ్గు లారీ బోల్తా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :

మణుగూరు మండలంలో సోమవారం బొగ్గు లారీ అదుపు తప్పి బోల్తా పడింది. మణుగూరు ఏరియా నుండి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్(బీటీపీఎస్)కు సోమవారం తెల్లవారు జామున బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ మార్గమధ్యలో రామానుజవరం గ్రామం పగిడేరు క్రాస్ రోడ్డు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ప్రతి రోజు ఈ మార్గంలో బొగ్గు లారీలు అతివేగంగా వెళ్తూ పశువులతోపాటు మనుషులను ఢీ కొట్టడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. బొగ్గు లారీల అతివేగాన్ని నియంత్రించాలని అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన వైఎస్‌ఆర్‌టీపీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇటీవల ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పినపాక, భద్రాచలం నియోజకవర్గాల వైఎస్‌ఆర్‌టీపీ నాయకులు సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకమల్ల ప్రదీప్‌కుమార్, కంది వెంకటరెడ్డి, ఉబ్బ సీతారాములు, శెట్టి జాన్సన్, సోడె చంద్రయ్య, పినపాక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామంలో హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఆదివాసీ వలస గ్రామం విప్పల గుంపు నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. తొలుత గ్రామంలో దోమల మందు పిచికారి చేసి అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, ఏఎంవో గొంది వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, రాంప్రసాద్, ఉమేష్, రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తిర్లాపురం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టర్ వెంకటరమణయ్య, డాక్టర్ స్పందన, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, సర్పంచ్ కామరాజు, లక్ష్మయ్య, శ్యామల, సుజాత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు ఎదురుగాలి

## -సాలార్‌తండా పర్యటనలో అడ్డుకున్న తండావాసులు-మా తండాకు ఏం చేశారో చెప్పాలని నిలదీసిన మహిళలు

మహబూబాబాద్, ఆగస్టు28, (ప్రభాతవార్త)

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం మున్సిపాలిటి పరిధిలోని సాలార్‌తండాలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వెళ్లినసమయంలో తండా వాసులు అడ్డుకున్నారు. మా తండాకు ఏం చేశావో చెప్పాలని నిలదీశారు. ఇన్నిరోజులు కనబడిని మేము ఎన్నికల సమయం వచ్చాకే కనబడుతున్నామని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాలన్ని మీ అనుచరులకే వచ్చాయని సామాన్యులకు ఎవరికి రాలేదని వారు ఆరోపించారు. గతంలోనే అభివృద్ధి జరిగిందని మహబూబాబాద్ మున్సిపాలిటి అయ్యాక ఏ ఒక్క అభివృద్ధి



పనులు కూడా జరుగలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. మీ పక్కన తిరిగే వారే ఓట్లు వేస్తున్నారా మేము వేయట్లేదా అని మహిళలు ఘాటుగా విమర్శించారు. గత ఎన్నికల్లో ఓట్లువేసి గెలిపిస్తే గెలిచాక ఇప్పటివరకు మేము కనిపించలేదా అని తండావాసులు అంటున్నారు. మహిళలు పెద్దఎత్తున రోడ్డుమీదకు రావడంతో పోలీసులకు వారికి మధ్య కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులను వెంట బెట్టుకుని



గ్రామాల్లో తిరుగుతున్నారని అభివృద్ధి చేస్తే పోలీసులను ఎందుకు తీసుకరావాల్సి వస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తండావాసులు ఒక్కసారిగా తిరుగబడడంతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పోలీసుల రక్షణలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేసి తిరిగి వెళ్లిపోయారు.

# సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆపాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు28, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆపాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాసంక్షేమ సమరంపై స్థానిక కూరగాయాల మార్కెట్ నుండి ధర్నాచౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ వార్డు సభలు బహిరంగంగా నిర్వహించి సంక్షేమ పథకాలకు



అర్హులను ఎంపిక చేయాలన్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్‌కార్డులు కూడా మంజూరు చేయలేదని సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు లింక్ పెట్టడంతో కార్డులేక ప్రజలు ధరఖాస్తు చేసుకోలేకపోయారని మండిపడ్డాడు. నూతన పెన్షన్‌లు రాకా వృద్దులు, వితంతువులు కార్యాలయాల చుట్టూతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకం పారదర్శకంగా నిర్వహించాలని, బిసి,మైనార్టీ రుణాలు అర్హులందరికి అందజేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, రేపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, తండా సందీప్, నర్ర శ్రావణ్, లింగనాయక్, రమేష్, వేణు, యాకమ్మ, శంకర్, పద్మ, రాణి, జమున, వీరన్న, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 59జీవో ప్రకారం ఉచితంగా ఇండ్ల హక్కుపత్రాలు ఇవ్వాలి

మహబూబాబాద్, ఆగస్టు28, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 59జీవో ప్రకారం ప్రజలకు ఉచితంగా ఇండ్ల హక్కుపత్రాలు ఇవ్వాలని సేవాలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నెంబర్ 59పేదల నడ్డివిరుస్తుందన్నారు. జీవో పేరుతో అనేక ఏండ్లుగా ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న కటిక పేదవారి నుండి ఒక్కొకరికి రూ.13 నుండి 30లక్షల వరకు కట్టాలని అధికారులు నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పుడుంటున్న ఇళ్లు అమ్మి డబ్బు కుదువామన్నా అంత డబ్బురాదని పేదలను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశ్నించాడు. దీన్ని సేవాలాల్‌సే తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గవర్నమెంట్ వ్యాల్యూకు అడ్డగోలుగా అధికంగా వసూలు చేస్తున్నారని ఈ వసూళ్లదందాను వెంటనే ఆపాలని అన్నారు. 59జీవోపై ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపియం పార్టీలు నోరుమెదపట్లేదని దీని వెనుక మర్మం ఎంటని వారు ప్రశ్నించారు. పేదల ప్రభుత్వం అని చెప్పుకునే సిఎం కేసీఆర్ పేద్దల వద్దనే 59జీవో పేరుతో రేక్కాడితేగాని దొక్కాడని పేద ప్రజల రక్తం పిండుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే 59జీవోపై పునరాలోచన చేసి పేదలకు ఉచితంగా హక్కుపత్రాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో దశలవారి ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్, అధికార ప్రతినిధి మాలోతు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు బోడ దిలీప్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్, ఆగస్టు28, (ప్రభాతవార్త)

జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఎన్‌హెచ్ఎం నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న 486మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం సంబందిత డిమాండ్‌తో ఈ నెల 31నుండి నిరవదిక సమ్మెకు వెళ్తున్నామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీశకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా ఎన్‌హెచ్ఎంలో వివిధ విభాగాల్లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని, నాణ్యమైన వైద్యాన్ని కార్పోరేట్ సేవలకు దీటుగా ప్రజలకు సేవలు చేయడంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నామన్నారు. కరోనా సమయంలో



విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యావత్ వైద్య సిబ్బంది తెలంగాణ రాష్ట్రాన్ని ప్రశంసించే విధంగా సేవలు అందించామని గుర్తుచేశారు. వెంటనే కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, 510జీవో అమలు చేస్తూ పేస్కేల్ నిర్ణయించాలని, మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా టిఎన్‌జివో జిల్లా నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రుక్మొద్దిన్, సామిత్, శ్రీనివాస్, రాజకుమార్, యగ్నేశ్వర్, అశోక్, నిలిమ, ఉమాకర్, శేషాద్రి,ఎన్‌హెచ్ఎం స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ప్రగతి సాదిస్తాం: జిల్లా కలెక్టర్



మహబూబాబాద్, ఆగస్టు28, (ప్రభాతవార్త)

ప్రభుత్వ గడువులోగా ప్రగతి సాదిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్‌తో కలసి కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు మండలం అప్పరాజుపల్లి అటవీక్షేత్రం, జగన్నాయకులగూడెంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రభుత్వ జీవో59ప్రకారం క్రమబద్దీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆసరాపెన్షన్‌లు, గొర్రెల పంపిణీ జరుగుతుందని, గృహలక్ష్మి ధరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. కారుణ్య నియామకాలను పూర్తిచేశామని, పంచాయతీ కార్యదర్శులు 248మందిలో 29మంది మాత్రమే వివిధ కారణాలతో మిగిలిపోయారని వారిలో కూడా 14మందికి వేగవంతంగా పూర్తిచేస్తామని, వివిధ కేసులలో ఉన్నవారిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ఆయాశాఖల అధికారులు నర్సింహస్వామి, బాలరాజు, శ్రీనివాస్,కిరణ్‌కుమార్,సదానందం,ప్రసన్నరాణి పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిరోధించడం మనందరి బాధ్యత



మరిపెడ, ఆగస్టు28, (ప్రభాతవార్త)

మానవ అక్రమ రవాణాను అరికట్టడం మనందరి బాధ్యత అని మరిపెడ సిడిపివో శిరీష అన్నారు. సోమవారం లచ్చతండా రైతువేధికలో మానవ అక్రమ రవాణాపై ఈ నెల 28,29తేదీల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంల మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద నేరమన్నారు. ప్రతిరోజు ఎంతోమంది అమాయక బాలికలు, మహిళలు లైంగిక వేదింపులకు, అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. మీ ప్రాంతాలలో ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య, శ్రీకాంత్, శ్రావ్య, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, రాణి, కవిత, శ్రీలత, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమానికి పెద్దపీట



మరిపెడ, ఆగస్టు28, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని తానంచెర్ల, గిరిపురం గ్రామాలలో దళితబంధు పథకంపై దళితులకు అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దళితబంధు పథకాన్ని నిర్వీర్యం చేయకుండా అర్హులందరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఆర్.సత్యనారాయణరెడ్డి, నాయకులు రాంబాబు, రవీందర్, మాణిక్యం, సర్పంచ్‌లు దిగిచెర్ల శ్వేతాముఖేష్, శ్రీనివాస్, జనార్ధన్, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# మతరాజకీయాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
కేంద్ర బిజెపి ప్రభుత్వం మతరాజకీయాలు చేస్తూ అధికారంలో చేజిక్కించుకోవాలని చూస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక సుందరయ్యభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం కోట్లాదిరూపాయల ప్రజాధనాన్ని వినియోగించి శాస్త్రవేత్తలు ఎంతో మేధస్సు ఉపయోగించి చంద్రగ్రహంపై ల్యాండర్ పంపి, రోవర్‌తో పరిశోధనలు చేస్తుంటే ఇలాంటి శాస్త్రీయ చారిత్రక ఘట్టాన్ని సైతం నరేంద్రమోడి ఆర్ఎస్ఎస్ భావజాలంతో మత రాజకీయం చేసి



ల్యాండర్ దిగిన ప్రదేశానికి శివశక్తి పేరుతో నామకరణం చేయడం భారతీయ లౌకిక విధానాలకు తూట్లు పొడవటమేనని అన్నారు. అనంతరం 2000ల సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి అమరులైన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ



పోరాట ఫలితమే నేటికి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ లాంటివి ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, చిరంజీవి, తగరం జగన్నాథం, గంగరాజు, సీతారామయ్య, గోవిందు, నిర్మల, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మట్టి రవాణా

### -ప్రశ్నిస్తే అనుమతులు ఉన్నాయని సాకులు

**-సమాచారం అందిన వెంటనే రవాణా నిలిపివేసిన అధికారులు**

**-అనుమతి పత్రాలను పరిశీలించిన తరువాతే రవాణా చేయాలని ఆదేశం**



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
యాదగిరిగుట్ట మండలం మాసాపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని పట్టా భూమిలో నుండి వైటీడీ డెవెలప్‌మెంట్ కాంట్రాక్టర్స్ అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తూ యాదాద్రి దేవస్థానం పరిధిలోని కొండ కింద గల బస్టాండ్ సమీపంలో వైటీడీఏ డెవెలప్‌మెంట్‌కు ఆ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. తవ్వకాలు జరపడానికి పూర్తిగా పర్మిషన్‌లు ఉన్నాయని, సంబంధిత ఆర్డీవో, తహసిల్దార్‌ల అనుమతులతోనే తవ్వకాలు జరుగుతున్నట్లుగా వైట్‌డే కాంట్రాక్టర్‌లు చెబుతున్నారు. కాగా ఈ అక్రమ తవ్వకాలపై యాదగిరిగుట్ట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ నరసింమారావులను వివరణ కోరగా స్పందించిన రెవెన్యూ అధికారులు



తవ్వకాలు జరుగుతున్న స్థలానికి చేరుకుని తాత్కాలికంగా తవ్వకాలు జరుపుతున్నటువంటి హిటాచిని, టిప్పర్‌ను ఆపుతూ అక్కడి నుండి పంపిస్తూ ఇక్కడ తవ్వకాలు జరగడానికి మీ దగ్గర ఉన్నటువంటి పర్మిషన్‌లు ఏవైతే ఉన్నాయో .. వాటిని సంబంధిత యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో చూపించిన తరువాత తవ్వకాలు జరుపుకోవాలని ఆదేశించారు.

యాదగిరిగుట్ట మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లులను వివరణ కోరగా మాసాపేట గ్రామంలోని పట్టా భూములలో నుంచి గత కొద్దిరోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి అని సమాచారం అందిన వెంటనే సంబంధిత ఆర్ఐని ఘటనా స్థలానికి పంపించగా అక్కడ జరుగుతున్నటువంటి తవ్వకాలను చూసి తవ్వకాలు జరుపుతున్న వారితో మాట్లాడగా వారు తవ్వకాలు జరపడానికి పర్మిషన్లు ఉన్నాయని తెలపడంతో వారి దగ్గర ఉన్నటువంటి పర్మిషన్‌కు సంబంధించిన కాగితాలు తీసుకుని వచ్చి సంబంధిత యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో పొందుపరచారని, ఎమ్మార్వోకి చూపించిన తర్వాత తవ్వకాలు జరుపుకోవాలని చెప్పి, తాత్కాలికంగా అక్కడ నుంచి వాహనాలను పంపించామని, వారి దగ్గర పర్మిషన్‌కు సంబంధించిన కాగితాలు చూపించకుండా పర్మిషన్ లేదని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## డయల్ యువర్ డిఎమ్

**నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త**
నార్కట్‌పల్లి బస్‌డిపో పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్‌టిసి సర్వీసులపై తమకు ఉన్న సమస్యలు, సందేహాలు, సలహాలు అందజేయడానికి డిపో మేనేజర్‌తో డయల్ యేవర్ డిఎమ్ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చరవాణి సంఖ్య 9959226309 కు డయల్ చేసి డిఎమ్‌తో నేరుగా మాట్లాడాలని కోరారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి



**నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త**
మండలంలోని అమ్మనబోలు గ్రామ విద్యార్థులు, యువకులకు మోత్కూరు నుండి నల్లగొండ వెళ్ళే ఆర్టీసి బస్సు సకాలంలో రావట్లేదని, అధికరులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్ళి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన విద్యార్థులకు భరోసా కల్పించారు.

## సమస్యలను తీర్చాలంటూ ఆఫీసు ముందు ధర్నా



**నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త**
తరచుగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకోడానికి , సమస్యలను వివరించడానికి విద్యుత్ కార్యాలయాలన్ని సంప్రదించడానికి ప్రయత్నించినా అక్కడ ఎవరూ తమ ఫోన్లకు సమాధానం ఇవ్వడంలేదని ఏఈకి ఫిర్యాదు చేసినా స్పందన రాకపోవడంతో గ్రామస్థులంతా విద్యుత్ కార్యాలయం ముందు ధర్నాకు దిగినా ఎటువంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అవసరమైన మేర విద్యుత్ కోత విధించైనా లైన్లను పునర్ధరించి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

**చండూరు,28ఆగష్టు,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చండూరు పట్టణానికి చెందిన ఏలే వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆ సంఘం నాయకులు మందడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆహార పదార్థాల కల్తీని నివారించడంలో కల్తీ నిరోధకశాఖ పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. కొలతలలో వినియోగదారులు నష్టపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.

# అశ్వారావుపేట




## కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ నేత తాటి



**దమ్మపేట ఏజెన్సీ,ఆగస్టు 28, ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రియాంకా అలను అశ్వారావుపేట నియోకజవర్గ మాజీ ఎమ్మెల్యే , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు సోమవారం మర్యాధ పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను మరియు సర్వే పూర్తయిన పోడు భూములకు పోడు భూముల పట్టాలను వీలైనంత త్వరగా అందజేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మండల విద్యార్థులు



**దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర స్థాయి హామీ పోటీలకు మండలానికి చెందిన విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన హాకీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన లావణ్య, స్పందనలు రాష్ట్ర హామీజట్టులో స్థానం దక్కింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రవి, నాగేంద్రమ్మ, వాణిలను అభినందించారు.

## వాసవి దేవాలయంలో రుద్రాభిషేకాలు





**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం శివాలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్తానంలో శివాలయం ఎదురుగా దాదాపు 100 మందికి పైగా భక్తుల సహకారంతో కోటి శివ పార్ధవి శివలాంగాల తయారిని నిర్వహించారు. అనంతరం ఆ శివలింగాలకు, ఆలయంలో శివలింగానికి రుద్రభిషేకంను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, ఆలయ అధ్యక్షులు ముత్తా సుమాకర్, జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు, వాసవిక్లబ్ ప్రెసిడెంట్ శీమకుర్తి సుబ్బారావు, మహేశ్వరావు, కలకోటి రంగారావు, సత్యనారాయణ, తాతా శ్రీనివాసరావు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే తెలంగాణ అభివృద్ధి

కారేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు వైరా నియోజకవర్గ నాయకులు బానోత్ బాలాజీ నాయక్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం మేకలతండా గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సోనియమ్మ సారె అంటూ కాంగ్రెస్ నాయకులు చీరలను పంచిపెట్టారు. మండల పరిధిలోని మేకలతండా, దుబ్బతండా గ్రామాలలో బాలాజీ నాయక్ దంపతులు పర్యటించి కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శ్రావణమాసం సందర్భంగా ప్రతి ఆడపడుచుకు సోనియమ్మ సారెలను అందించాలనే లక్ష్యంతోనే వైరా నియోజకవర్గంలో గడపగడపకు తిరుగుతున్నట్లు వారు తెలిపారు. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12వేలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ధరణి పోర్టల్ రద్దు చేసి



పాత విధానాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోడు భూములకు పట్టాలు పంపిణీ , రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు సమకూరుస్తామన్నారు. చేయూత పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలిసిస్ రోగులకు నెలకు రూ. 4000పెన్షన్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తెల్లకార్డున్న ప్రతి కుటుంబానికి రూ. 5లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ. 5లక్షలు ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9రకాల నిత్యావసర సరుకులు, (రేషన్) పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4వేలు నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. పార్టీలో వర్గ విభేదాలకు తావు లేకుండా ఎవ్వరికి బీ - ఫామ్ వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునే దిశగా పనిచేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, పరిపాలన సజావుగా సాగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, యూత్ జాబో బూత్ జోడో పార్లమెంట్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ మండల ప్రెసిడెంట్ సునావత్ సాయి, మండల కో ఆర్డినేటర్ షేక్ అప్సర్, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ బొళ్ళ రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గుగులోత్ హర్షనాయక్, మైనార్టీ సెల్ మండల నాయకులు ఎస్‌కె పాషా, కిసాన్ సెల్ మండల నాయకులు దాసరి ఐలయ్య, బాలకృష్ణ, నాగేష్, గణేష్, శ్రీకాంత్, రవీందర్, వినయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన రామ్మూర్తి

కారేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని మల్లన్నగూడెం రావోజీ తండా, పేరుపల్లి గ్రామాల్లో సోమవారం వైరా నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు దరావత్ రామ్మూర్తి నాయక్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మల్లన్నగూడెం గ్రామానికి చెందిన మోతి శేఖర్ కుమారుడు మోతి దేవిడ్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆర్థిక చేసి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదే విధంగా పేరేపల్లి గ్రామానికి చెందిన దరావత్ దినేష్ నాయక్ ప్రమాదవశాత్తు మరణించగా, దినేష్ చిత్రపటానికి



పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. గిరిజన మహిళలకు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే ఇవన్నీ సాధ్యమని తెలియజేస్తూ, రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, వాణిజ్య విభాగం నాయకులు సురేందర్, మనియార్ మాజీ ఎంపీటీసీ గద్దం వెంకన్న, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, డాక్టర్ శ్రీను, ఓం ప్రకాష్, బాలునాయక్, వాంకుడోత్ రవి, శివ, నాగేశ్వరరావు, రామ్మూర్తి వెంకన్న, చిన్న, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాములునాయక్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్‌లాల్

### - కెసిఆర్ మాటే అందరికీ శిరోధార్యం- మనందరి నాయకుడు కెసిఆర్

వైరా,ఆగస్ట్28,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బానోతు మదన్‌లాల్‌ను కెసిఆర్ ప్రకటించిన తర్వాత సోమవారం మదన్‌లాల్ వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌కు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ కాబోయే వైరా నియోజకవర్గ రథసారధి మా బావ బానోతు మదన్‌లాల్ అన్నారు. మన నాయకుడు కెసిఆర్ ఆయన చేసిన దిశా నిర్దేశమే అందరికీ శాసనం అని, గిరిజన తండాలకు వెలుగులు చూపిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఏది చెబితే అది చేయడమే నా కర్తవ్యం అని, రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ఆదేశానుసారం వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన మా బావ మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, ఆ బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇప్పటి నుండి ఎన్నికలు అయ్యేంత వరకు ప్రతిఒక్కరూ పంద రోజులు పాటు ప్రజాక్షేత్రంలో ఉండి కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని



అన్నారు. వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలంగా ఉందని, మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాములునాయక్ సహాయ సహకారాలు, అండదండలు ఉండాలని ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను ప్రకటించిన తర్వాత ఎమ్మెల్యే రాములునాయక్‌కి ఫోన్ చేసి మాట్లాడితే ఆయన స్పందించిన తీరు ఎంతగానో నన్ను ఆకట్టుకుందని, బావ నేనున్నానని నేను మీ గెలుపులో కీలకంగా ఉంటానని ఎమ్మెల్యే రాములునాయక్ చెప్పడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా ఎమ్మెల్యే రాములునాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పర్యటించి ప్రతిఒక్కరిని కలిసి ఎన్నికల్లో గెలిచేందుకు ముందుకు పోతామన్నారు. బిఆర్ ఎస్ పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా ఇచ్చి మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చూడాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,జెడ్పీటిసి నంబూరి కనకదుర్గ, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, హనుమకొండ రమేష్, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, ఏదునూరి శ్రీనివాసరావు, మోరంపూడి బాబు, వనమా చిన్ని, భూమాత కృష్ణమూర్తి, కిలారి కిరణ్‌కుమార్, ఆదూరి ప్రేమ్‌కుమార్, మేడూరు రామారావు, చక్రవరినత, గుజ్జర్లపూడి దేవరాజు, పెరుగు ప్రసాద్, దొంతెబోయిన గోపి, సూర్యదేవర శ్రీధర్, కోటేశ్వరరావు, సింగారపు నరేష్, కారుకొండ బోస్, యంగ్రాతి గోపాలరావు, దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, తన్నీరు నాగేశ్వరరావు, సురేష్, కర్నాటి హనుమంతరావు, నల్లబోలు వెంకటరెడ్డి, యలదండి రోశయ్య, ముదిగొండ పుల్లయ్య, రంగా సత్యనారాయణ, అనుమోలు సైదులు, వల్లెపు రాము, ఏలూరి నర్సింహారావు, అప్పారావు, శివ, బత్తుల ఫణి తదితరులు పాల్గొన్నారు.




## నామా సేవలు అభినందనీయం

కారేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు చొరవతో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో సుమారు రూ. 50కోట్లకు పైగా వివిధ కుటుంబాల వరకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు జిల్లా బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం మాట్లాడు తూ.... బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం స్థానిక నాయకుల



ఆధ్వర్యంలో 170మంది ఆటో కార్మికులకు నామా ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ వారి సహకారంతో కాకి దుస్తులు అందజేయనున్నట్లు తెలిపారు. నియోకవర్గ పరిధిలో చాలా చోట్ల బోర్లు వేయించారని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా తానున్నానంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ, వారి సమస్యలను తీరుస్తూ అందరికీ అండగా నిలబడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు అందరివాడు అని బత్తుల శ్రీనివాసరావు అభివర్ణించారు.

## పలువురిని పరామర్శించిన మదన్‌లాల్



వైరా,ఆగస్ట్28,ప్రభాతవార్త: మున్సిపాలిటీలో సోమవారం వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7వ వార్డులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చెరుకూరి శ్రీనివాసరావు, కొండపనేని నర్సింహారావులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటీల 4వ వార్డులో మరణించిన బొగ్గుల విజయలక్ష్మి దశదిన కార్యక్రమంలో పాల్గొనగన్న వైరా మాజీ శాసనసభ్యులు మదన్‌లాల్ విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విజయలక్ష్మి కుమారులు బొగ్గుల రాజేందర్‌రెడ్డి, జయప్రకాశ్‌రెడ్డిలను పరామర్శించారు. 20వ వార్డులో గుగులోతు విజయ, 14వ వార్డులో ఇటీవల మరణించిన వాంకుడోతు తులశ్యా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొంది వచ్చిన భూక్యా నరేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బానోతు సాయిను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్, పాముల వెంకటేశ్వరరావు, యంగ్రాతి గోపాలరావు, కోటేశ్వరరావు, ఏనుగు హనుమంతరావు, పెరుగు ప్రసాద్, ఆదూరి ప్రేమ్‌కుమార్, శివ, ఏలూరి నర్సింహారావు, బోస్, ముదిగొండ పుల్లయ్య, నల్లబోలు వెంకటరెడ్డి, రంగా సత్యనారాయణరెడినడ, అనుమోలు సైదులు తదితరులు ఉన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగులు వితరణ

వైరా,ఆగస్ట్28,ప్రభాతవార్త: వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి, శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో పల్లిపాడు, వైరాకు చెందిన చిరు వ్యాపారులు లక్ష్మీ, మల్లమ్మ, వేముల పద్మ, వెంకటేశ్వర్లు, ఉమా మహేశ్వరరావు, రామారావు, శ్రీనుకు మొత్తం ఏడుగురికి గొడుగులు అందించారు. జీఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ రోడ్డు



ప్రక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి ఎండ, వాన నుంచి గొడుగులు కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో దయానంద్ సుడిగాలి పర్యటన

*తల్లాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ నుండి టికెట్ ఆశిస్తున్న డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆర్యవైశ్య ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులైన నేరెళ్ళ విశ్వనాథం ఇంటికి వెళ్ళి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. అక్కడ్నుండి దాల్ మిల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు జవ్వాజి సుబ్బారావు, జవ్వాజి నరసింహారావు, చిన్న నగేష్, పెద్ద నగేష్ గృహాలకు వెళ్ళగా జవ్వాజి నరసింహారావు ఘనంగా సత్కరించారు. అక్కడ్నుండి మిల్లుల వద్దకు వెళ్ళి వ్యాపారులను కలిసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. బొజ్జా వెంకటేశ్వర్లు, దారా సత్యనారాయణ, బండారు నరసింహారావు మిల్లుల వద్దకు వెళ్ళి





అప్యాయంగా పలకరించారు. అనంతరం హమాలీల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికుల సంక్షేమానికి పాటుపడుతుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండదండలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డే రామారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, వేమిశెట్టి నాగన్న, దుండేటి వీరారెడ్డి, నేరేళ్ళ వెంకటేశ్వరరావు, సరికొండ అప్పలరాజు, మారెళ్ళ మల్లిఖార్జునరావు, షేక్ మీర్జా మైబు, టి. జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, శీలం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో ముగిసిన ఏఐటీయూసీ కేంద్ర మహా సభలు

## సెంట్రల్ కౌన్సిల్‌లో జేవీఆర్, కిష్టారం ఓసీలలోనివారికి ప్రాతినిధ్యం

*సత్తుపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:*

సెంట్రల్ కౌన్సిల్‌లో జేవీఆర్, కిష్టారం ఓసీల వారికి ప్రాతినిధ్యం గోదావరిఖనిలో నటువంటి నిర్ణయాలపై చర్చించారు. సింగరేణి కార్మికుల యొక్క సమస్యలు పరిష్కంచే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ సంఘం అని వారు ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గంలో సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓపెన్‌కాస్టు గనులలో విధులు నిర్వహిస్తున్న











ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27వ తేదీలలో నిర్వహించిన 16వ మహా సభలు సోమవారం దిగ్విజయంగా ముగిశాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిధులుగా ఏఐటియూసీ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివావు,

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మరియు ఆ సంఘ ప్రముఖులు హాజరై ఏఐటియూసీ బలోపేతానికి తీసుకోవాల్సి పేర్కొన్నారు. ఈ మహా సభలలో సింగరేణి బొగ్గు బ్లాక్ ప్రైవేటీకరణపై సింగరేణికార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమైందని కార్మికుల చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న ప్రధాని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తదితర డిమాండ్‌లను మహా సభలో కార్యచరణ రూపొందించారు. మహా సభల అనంతరం ఏఐటియూసీ నూతన కార్యవర్గాన్ని ఐదుగురు సభ్యులకు సెంట్రల్ కౌన్సిల్ మరియు కార్యవర్గంలో ప్రాతినిధ్యం కల్పించారు. సెంట్రల్ కౌన్సిల్ సభ్యులుగా సముద్రాల సుధాకర్, ధారా భీమయ్య, కౌన్సిల్ సభ్యులుగా భరణి, దమ్మాలపాటి నర్సింహారావు, జి. నర్సింహాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుక జేవీఆర్ మరియు కిష్టారం ఓసీలలోని తోటి కార్మికులు అభినందించారు.

## అపోహలు నమ్మొద్దు....

# మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి నేనే: చలమల

*మర్రిగూడ, ఆగస్టు 28 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేనని, సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర 85 గ్రామాల్లో పూర్తి అయిందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించుకోవడానికి పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నారన్నారు. పేదల సంక్షేమాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్‌ను మించి ఇతర పారీ ్టలు పనిచేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళల విన్నపం మేరకు గ్రామాల్లో బెల్టుషాపులను మూసివేయనున్నట్లు తెలిపారు. రైతుబంధును కౌలు రైతులకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వైఖరిని ఖండించారు. మునుగోడు ఉప ఎన్నికల నుండి అధిష్టానం గురుతర భాద్యతను నెరవేర్చుకుంటూ మునిగిపోతున్న మునుగోడు కాంగ్రెస్‌ను తాను కాపాడే ప్రయత్నం చేస్తున్నానన్నారు. అందు కోసం అధిష్టానం పూర్తిగా మునుగోడు అభ్యర్థిగా తనకే సీటు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, రఘునందన్‌రెడ్డి, బన్సీలాల్, భిక్షం తదితరులు ఉన్నారు.

# నీ వెంటే మేమున్నామంటూ గ్రామస్తుల భరోసా

*మర్రిగూడ, ఆగస్టు 28 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చలమల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర సోమవారం మండలంలోని దామెరభీమనపల్లి, వట్టిపల్లి, భట్లపల్లి, మర్రిగూడ, రాజపేట తండాలలో గడప గడపకు కాన్గ్రగెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీగా తరలివచ్చి నీ వెంటే మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. అనంతరం చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో రేషన్ దుకాణాల నుండి తొమ్మిది రకాల వస్తువులను ప్రజలకు అందించేవారని, బిఆర్ఎస్ పాలనలో కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను పూర్తి స్థాయిలో తీర్చనున్నట్లు తెలిపారు. అదే విధంగా బిఆర్ఎస్ నాయకులు పేదల సంక్షేమాన్ని ఎన్నడో విస్మరించారని ఆరోపించారు.

ఏది ఏమైనా ప్రతి గ్రామం నుండి భారీగా తరలివచ్చి నీరాజనపాలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నుండి పూర్తి స్థాయిలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## లక్ష్మణరావుకు నివాళులర్పించిన డాక్టర్ మట్టా



*కల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన కీ.శే. కొమ్మినేని లక్ష్మణరావు దశదిన కర్మకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టీ విభాగం కార్యదర్శి భూక్యా శివకుమార్ నాయక్, ఏనుగు సత్యంబాబు, తురాబ్ అలీ, బత్తుల రామారావు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యూత్ వింగ్ ఉపాధ్యక్షులు పరిమి భరత్, తూము నర్సింహారావు, యనుముల రాము, భూక్యా పంతులు, భూక్యా కృష్ణ, దామల సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరుతో రూ.100 నాణెం విడుదల పట్ల ఎమ్మెల్యే హర్షం

*సత్తుపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చిర స్థాయిగా గుర్తింపు ఉండే విధంగా స్వర్గీయ ఎన్టీ రామారావు పేరుతో రూ. 100 స్మారక నాణాన్ని సోమవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా విడుదల చేయడం పట్ల స త్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సినిమా ప్రస్థానవ వస్తే మొదటిగా చెప్పుకునే పేరు నందమూరి తారక రామారావు అని, తెలుగు ప్రేక్షకులలో విశ్వ విఖ్యాత నట సార్వభౌముడిగా ఎన్టీఆర్ స్థానం చిరస్మరణీయమని శత జయంతి సందర్భంగా రూ. 100 సార్మక నాణాన్ని విడుదల చేయడం హర్షించ దగిన విషయమని ఎమ్మెల్యే సండ్ర పత్రికలకు తెలిపారు.

ముఖ్యమంత్రిగా ఎన్టీ రామారావు తెలుగు ప్రజలకు సంక్షేమ పథకాల కోసం పాలనాపరమైన సంస్కరణలు చేసి తెలుగు ప్రజల యొక్క హృదయాలలో చెరగని ముంద్ర వేసుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్య సండ్ర కొనియాడారు. గొప్ప మహనీయుడు ఎన్టీ రామారావు గుర్తుగా రూ. 100ల స్మారక నాణాన్ని కేంద్ర ప్రభుత్వం ముంద్రించి నందుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక అభినందలు తెలిపారు.

## మాంసాహార మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త*

నల్లగొండ పట్టణంలో మాంసాహారం మార్కెట్‌ఖను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కటిక వ్యాపారస్తులను ఆదుకోవాలని పట్టణ మీట్ మర్చంట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఎండి గౌస్, ఉపాధ్యక్షులు గోగికర్ శంకర్‌లు కోరారు. సోమవారం పట్టణంలోని ప్రకాశం బజార్‌లో నల్లగొండ పట్టణ మీట్ అసోసియేషన్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణ మీట్ మటన్ దుకాణాల ఏర్పాటుకు ఎమ్మెల్యే, మున్సిపల్ కమీషనర్ చొరవ చూపాలని కోరారు. ప్రకాశం బజార్‌లో మీట్ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్, షానుర్‌బాబు, అనిల్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

# ముచ్చర్ల హెల్త్ వెల్నెస్ సెంటర్ బేష్-అభినందించిన కేంద్ర బృందం

## 76శాతంతో సర్టిఫికెట్ జారీ

*కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల హెల్త్ వెల్నెస్ సెంటర్ ( పల్లె దవాఖాన) ఆయుస్మాన్ భారత్‌కు అరుదైన గుర్తింపు లభించింది.ఈ నెల 8న సెంటర్‌ను కేంద్ర బృందం సందర్శించి నిర్వహణ తీరు తెన్నులు, అందిస్తున్న వైద్య సేవలు, లక్ష్యాల సాధనకు తీసుకుంటున్న చర్యలు, కేంద్ర అభివృద్ధి, రికార్డుల నిర్వహణ,సిబ్బంది పనితీరు తదితర అంశాలను స్వయంగా పర్యవేక్షించింది.సంతృప్తిని వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో 76శాతం ప్రగతిని సాధించింది.దీంతో ఎన్ క్వాస్ సర్టిఫికెట్ జారీ చేసింది.7రకాల సర్వీసులను పరిశీలించి అందుకు సబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేసింది.జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల ఆధారంగా రాష్ట్రస్థాయిలో గుర్తింపును ఇవ్వడం



జరిగింది.వెల్నెస్ సెంటర్‌కు తగిన గుర్తింపుని తీసుకొచ్చేందుకు డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, డాక్టర్ సౌజన్య, హెచ్‌వో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్లు నరేందర్ నాయక్,ఎం.రాజు, ఏఎన్ఎంలు డి.చంద్రిక, డి.భూలమ్మ, కె.మీనా, హెల్త్ అసిస్టెంట్ ఏ.శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు కె.మణి, కే.జానకిలు కృషి చేశారు.ప్రజా ప్రతినిధులు, ప్రజలు, గ్రామస్తుల సహకారంతో వారు కృషి చేశారు.



ముచ్చర్ల హెల్త్ వెల్నెస్ సెంటర్‌కు తగిన గుర్తింపు లభించడం పట్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, రోగులు, అంగన్వాడీలు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.నిర్విరామంగా కృషి చేసిన వైద్య సిబ్బందికి కృత్ఞతలు తెలిపారు.




## కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



*నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. సోమవారం మూటాపురం గ్రామం నందు రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం భవనంకు ఆయన శంఖుస్థాపన చేసారు. అలాగే, రూ.1కోటి 50లక్షల వ్యయంతో నిర్మించనున్న మంద్రాజుపల్లి టూ మంద్రాజుపల్లితండా బిటి రోడ్డు నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేసారు. అనంతరం, మంద్రాజుపల్లి గ్రామంలో తాటికొండ నాగభూషణం, నారయ్య జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, గ్రంధాలయ భవనంలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపలి ్ల పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మంద్రాజుపల్లి, మూటాపురం, అమ్మగూడెం గ్రామాల సర్పంచ్‌లు నెల్లూరి అనురాధ, బాణోతు రాంబాయి, గండు సతీష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గారపాటి పన్సింహరావు, నల్లాని మల్శికార్జునరావు, కుండా శ్రీనివాసరావు, బెల్లం పుల్లయ్య, కొండా కనకప్రసాదు, లింగం యలమంద, దాసరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యపరీక్షలు



*చండూరు,28ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు మండల పరిధిలోని గుంద్రపల్లి, చొప్పరివారిగూడెం, ఉడుతలపల్లి, పడమటితాళ్లకస్తాల గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యలక్ష్మిపథకం ద్వారా అమలు అయ్యే భోజనాలను అంగన్వాడీ నిర్వాహకులు ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు,ఆయాలు, పాల్గొన్నారు.

## గౌడకులస్తులకు ఘోర అవమానం

*చింతపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం కుర్మేడ్ ఎక్స్ రోడ్‌లో ఆదివారం ఏర్పాటు చేసినబహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండల కేంద్రంలోని గౌడ ప్రజా ప్రతినిధులను, స్థానిక సర్పంచ్,ఎంపిటిసిలను పిలువకుండా రాష్ట్ర కల్లుగీత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అధికార పార్టీ నాయకులు, అగ్రకుల నాయకులను పిలుచుకోవడం చాలా బాధాకరం అని, జైగౌడ సంఘం జిల్లా నాయకులు పాలగోని వినోద్ గౌడ్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.పాపన్నగౌడ్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ అగ్రనాయకులవద్ద చందాలు వసూలుచేసి అగ్రకులాలను,అధికార పార్టీ నాయకులను పిలుచుకుని కార్యక్రమం నిర్వహించారని ఆవేధన వ్యక్తం చేశారు. చింతపల్లి మండలంలో గౌడ ప్రజా ప్రతినిధులు, గౌడ నాయకులు ఉన్నారన్న సంగతి మరచి పాపన్న ఆశయాలను అగ్రకుల,అధికార పార్టీ నాయకుల కాళ్ల దగ్గర తాకట్టు పెట్టినతీరు, పాపన్న చరిత్ర గొప్పదని చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆయిల్ వెంకన్నకు తెలియదా గౌడ ప్రజా ప్రతినిధులకు గౌరవందక్కలేదని అంటూ కార్పోరేషన్ చైర్మన్ పల్లెరవికుమార్ గౌడ్‌ను సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు.దీనికి సమన్వయ సమితి అధ్యక్షుడిగా సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు.గౌడ ప్రజా ప్రతినిధులు, గౌడ నాయకులను పిలవకుండా అవమానపరిచడం కార్యక్రమం నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని,కమిటి నాయకుల ఫోటోలను,బ్యానర్లను అగ్రనాయకుల కళ్లదగ్గర వేసుకోవడం గౌడజాతికి అవమానంగా భావిస్తూ ఇందుకు కారణమైనవారు బహిరంగంగా తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ,ఈ విషయంపై గౌడపెద్దలు స్పందించాలని కోరుతున్నామన్నారు.

## స్పెషల్ డ్రైవ్ అడ్మీషన్‌లను సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చేరగోరు విద్యార్ధులకు గాను దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మీషన్‌లకు సెప్టెంబర్ 4వ తేదీ చివరి గడువని ఆకళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు సోమవారం స్ధానిక విలేకరులకు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో అడ్మీషన్‌లు పొందగోరు విద్యార్ధులు ఈ నెల 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన చెప్పారు. వివిద గ్రూప్‌లలో ఖాళీగా ఉన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయని ఆయన వివరించారు. బిఏ ఇంగ్లీష్ మీడియంలో 34, తెలుగు మీడియంలో 51, బికాం (కంప్యూటర్) 40, బిఎస్సీ లైఫ్‌సైన్స్‌లో 39, బిఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 52 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు డిగ్రీలో సీటు పొందని విద్యార్ధులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగ ం చేసుకోవాలని ఆయన చెప్పారు. మిగతా వివరాల కోసం కళాశాల సెల్ నెంబర్ 9866462616ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా నరసింహ 24వ వర్ధంతి



*చండూరు,28ఆగష్టు,ప్రభాతవార్త:*

బడుగుబలహీన వర్గాలకు అండగా ఉంటూ పేద ప్రజలగుండెల్లో నిలిచిన వ్యక్తి కామ్రేడ్ మాదగోని నరసింహఅని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన మాదగోని నరసింహ 24వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నరసింహ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో ఎర్రజెండాలతో ర్యాలి నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యం మాట్లాడుతూ భూస్వాములకు,పెత్తందార్లకు ఎదురుతిరిగి పేదల పక్షాన పోరాడిన వ్యక్తి మాదగోని నరసింహ అని కొనియాడారు. నేటి యువతరం ఆయననను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,జిల్లా సమితి సభ్యులు నలపరాజు రామలింగయ్య ,మాజి జెడ్పీటిసి మాదగోని విజయలక్ష్మి,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు,తిప్పర్తి రాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్,దోటి వెంకన్న, బండమీది వెంకన్న, జెల్లా శ్రీను,గంటా రమేష్, సిహెచ్ ఊశయ్య,శాఖ కార్యదర్శి పల్లె నరసింహ, పరమేశ,ముత్తయ్య,హమీద్,శ్రీశైలం,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

*త్రిపురారం,28ఆగష్టు,ప్రభాతవార్త:*

గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్‌తో లబ్దిదారుల ఎంపికల్లో ప్రాధాన్యత కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ఎస్‌కె.ఖలీల్ కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ గాజుల ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలు,కులాలకు అతీతంగా అన్ని గ్రామాలలో వికలాంగులను గుర్తించి పథకంలో అవకాశం కల్పించాలన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాయల



*నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

నేలకొండపలి ్ల మండలంలోని వివిద గ్రామాలకు చెందిన పలు కుటుంబాలను సోమవారం టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మాతృవియోగ ంకు గురైన కోనాయిగూడెం గ్రామంకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లును ఆయన పరామర్శించారు. మృతురాలు వడ్లమూడి తిరుపతమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. అలాగే, నాచేపలి ్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన యాతాకుల వెంకటేశ్వర్లు మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుడు యాతాకుల వెంకటేశ్వర్లు చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రేస్ నాయకులు పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల పరిష్కారానికి సత్వర పరిష్కారం

## గ్రీవెన్స్‌డేలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త ః**



ప్రజా వినతుల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గ్రీవెన్స్‌డేలో ప్రజల నుండి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అదికారులకు సత్వర చర్య నిమిత్తం బదలాయించారు. బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంకు చెందిన కె బ్రమరాంబ తన భర్త రామాచారి వృద్దాప్య ఫించన్ పొందుతూ 2021వ సంవత్సరంలో మరణించారని అప్పటి నుండి నాకు వృద్దాప్య లేదా వితంతు ఫించను కొరకు మీ సేవా కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవడానికి వెల్లగా రిజక్ట్ అవుతుందని, తనకు ఫించన్ మంజూరు చేయించాలని సమర్పించిన ధరఖాస్తును, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంకు చెందిన బేతుమల్ల రాములమ్మ భర్త నర్సయ్య (లేటు) తనకు వితంతు లేదా వృద్దాప్య ఫించను మంజూరు చేయాలని సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ది అధికారిని ఆధేశించారు. రఘునాధపాలెం మండలం పాపటపల్ల గ్రామంకు చెందిన షేక్ నజీర్ తాను బస్ పాస్ కోసం ఆర్టీసీ బస్సు స్టాండ్ నందు ధరఖాస్తు చేసుకున్నప్పటికి అధికారులు అట్టి దరఖాస్తును తిరస్కరించుచున్నారని తనకు బస్ పాసు ఇప్పించాలని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను ఆదేశించారు. ఏన్కూరు మండలంకు చెందిన పొన్నెబోయిన రాములు, ఉమ్మినేని కృష్ణయ్య తమకు మేడిపల్లి సర్వే నెం. 24/ఇలో 6'32కుంటల భూమి కలదని అట్టి భూమికి సంబంధించి తమ పక్కన సీలింగ్ పొలం సర్వే నెం. 25లో గల దుగ్గిరాల గోపులు తండ్రి వెంకయ్య తమ పొలం 24/ఇలో ఉందని ఆర్ధికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అట్టి భూమిని సర్వే చేయించి మా భూమికి అతిని భూమికి హద్దులు నిర్ణయించాలని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారును ఆదేశించారు. రఘునాధపాలెం మండల: గణేశ్వరంకు చెందిన జి సతీష్‌బాబు తాను ఫారెస్ట్ అటవీ హక్కుల పట్టా మంజూరు విషయమై తాను ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, దానికి పాసు పుస్తకం ఇప్పించాలని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ ఓఎస్‌ఇని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు డి మధుసూదన్‌నాయక్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి విద్యాచందన, జిల్లా అదికారులు తదితరులు గ్రీవెన్స్‌డేలో పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు

- ఆసరా పింఛన్లు బదిలీ 3 రోజుల్లో పూర్తి చేయాలి
- గొర్రెల పంపిణీ చేపట్టాలి
- గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:**



సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక, జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్, డీఆర్‌డీవో మధుసూదన్ రాజులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ... స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా పింఛన్, రెండో విడత గొర్రెల పంపిణీ, బీసీ, మైనార్టీలకు లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మీ, దళితబంధు, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, కారుణ్య నియామకాలు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబదీనదకరణ తదితర పలు అంశాలపై సీఎస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే వేడుకల ముగింపు కార్యక్రమానికి జిల్లా నుంచి హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జెడ్పీ సీఈవోకు కలెక్టర్ సూచించారు. వృద్దాప్య, ఆసరా పింఛన్ దారులు మరణించిన పక్షంలో వారి భాగస్వామికి పెన్షన్ బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్ ధరఖాస్తులను మూడు రోజుల్లో మంజూరు చేయాలని అన్నారు. గొర్రెల పంపిణీ పథకం కింద మన జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో ఇదే రీతిలో త్వరితగతిన యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. బీసీలకు కులవృత్తుల కింద లక్ష రూపాయల ఆర్థిక సాయం మొదటి దశలో మంజూరైన చెక్కుల పంపిణీ పూర్తైనందున, రెండో దశ అమలుకు చర్యలు తీసుకోవాలని, రెండో విడతలో ఆన్‌లైన్‌లో మాత్రమే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావు, బీసీ సంక్షేమాధికారి ఇందిర, పశుసంవర్ధక శాఖ డీడీ పురంధర్, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.



# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

## -ర్యాలీగా ఐటిడిఏ పీవోకు వినతిపత్రం సమర్పించిన ఏఎన్ఎంలు

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**

గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని భద్రాచలం స్థానిక దీక్షా శిభిరం నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌కు వినతపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ .. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పై అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్ల సాయికుమార్ మాట్లాడుతూ .. 2006 నుండి ఇప్పటి వరకు నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని 2/2023ను రద్దు చేయాలని అన్నారు. స్వరాష్ట్ర పాలనలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాలు రద్దు చేసి రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు సమ్మె చేస్తుంటే గ్రామాల్లో విష జ్వరాలతో అంటూ రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మెకు విరమింప చేసే విధంగా చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలనాగమ్మ, వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్యలక్ష్మీ, విజయలక్ష్మి, స్వాతి, పూర్వ, పద్మ, ముత్తమ్మ, శ్యామల, భూలక్ష్మి, భద్రమ్మ, సరస్వతి, విజయ, సుభద్ర, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది పనితీరును జిల్లా అధికారులు పరిరక్షణ చేయాలి

## ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త ః**



ఐడీఓసీ అధికారులు, సిబ్బంది హాజరును జిల్లా అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సిబ్బంది హాజరు, జీవో 58 అమలుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఐడీఓసీ అధికారులు, సిబ్బందికి ఆధార్ ఎనబుల్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టంను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. విధులకు హాజరైన వారు బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టంలో తమ హాజరును నమోదు చేసుకొనేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. శాఖల వారీగా హాజరును కలెక్టర్ సమీక్షించి, అధికారులను సిస్టంలో హాజరు మెరుగు పర్చుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జీవో 58లో నమోదైన ధరఖాస్తుల పరిశీలన ఈ వారంలోగా పూర్తి చేయాలన్నారు. అవసరమైన చోట అదనపు టీంల ఏర్పాటు చేసి ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్లు స్లాట్ ప్రకారం పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా తహశీల్దార్‌లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, డీఆర్డీవో విద్యాచందన, ఖమ్మం ఆర్డీవో గణేస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ ఎంపీ కాలనీలోని విద్యార్థులకు యూనిఫాం అందించాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఎంపీ కాలనీ నందు చదువుతున్న పిల్లలకు వెంటనే యూనిఫాం అందించాలని మిడ్ డే మీల్స్ వర్కర్స్‌కు చెల్లించాల్సిన బకాయి బిల్లులు వెంటనే అందించాలని సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సమస్యలపై వారు సర్వే చేశారు. ఈ సందర్భంగా మిడ్ డే మీల్క్ వర్కర్స్‌కు గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని, అందువల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు సర్వే బృందానికి తమ గోడు వెళ్ళబుచుకున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడగా బిల్లులు సబ్మిట్ చేశామని, బడ్జెట్ కూడా రిలీజ్ అయ్యిందని, రెండు మూడు రోజుల్లో బిల్లులు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కన్వీనర్ డీ.సీతాలక్ష్మి, పార్టీ శాఖ కార్యదర్శులు డీ.రామకృష్ణ, అన్నపూర్ణ, కనకశ్రీ, తదితరులు పాల్గొన్నారు.